


https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY




సంపుటి 10 | సంచిక 333 | కర్నూలు | శుక్రవారం జనవరి 02 2026 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

## ప్రజలకు న్యూ ఇయర్ విషెస్ చెప్పిన చంద్రబాబు

### హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ లక్ష్యంగా పనిచేస్తున్నామని వెల్లడి

అమరావతి,జనవరి1(శ్రీచక్ర) రాష్ట్ర ప్రజలకు సీఎం చంద్రబాబు నాయుడు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రప్రజలకు 2026 సంవత్సరంలో రెట్టింపు సంతోషం, సంక్షేమం, అభివృద్ధి అందిస్తానని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ లక్ష్యం చేరుకోవడంలో ఈ ఏడాది మరెన్నో అడుగులు పడాలని ఆకాంక్షించారు. 2025లో కూటమి ప్రభుత్వ పాలన మరిచిపోలేని విజయాల్ని అందించిందన్నారు. ఎన్నో మైలురాళ్లను చేరుకుందని.. అనేక సంక్షేమ, అభివృద్ధి పనులకు నాంది పలికిందని గుర్తు చేశారు. ఇది ఒక సంవత్సరం కాదు.. నాటి విధ్వంసం నుంచి రాష్టాన్ని వికాసం వైపు నడిపించిన గొప్ప మలుపు అని అభివర్ణించారు. ఎన్నో సంక్షోభాలు, సమస్యలు, సవాళ్లను అధిగమించా మని చెప్పారు. 2026లోనూ ఇదే స్ఫూర్తి కొనసాగనుందన్నారు. ప్రజల జీవితాల్లో కొత్త కాంతులు నింపాలని చెప్పారు.మరోవైపు సన్ రైజ్ స్టేట్ ఆంధ్రప్రదేశ్‌లో 2026లో తొలి సూర్యోదయం అరకు లోయ నుంచి అంటూ సీఎం చంద్రబాబు నాయుడు ట్వీట్ చేశారు. అరకు లోయలో సూర్యోదయం



వీడియోలు సీఎం చంద్రబాబు నాయుడు పోస్ట్ చేశారు. రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి నిబద్ధులైన గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి, వారి నేతృత్వంలో బాధ్యతలు నిర్వర్తిస్తున్న మంత్రివర్గ సహచరులకు హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శాసన మండలి ఛైర్మన్, డిప్యూటీ ఛైర్మన్, శాసన సభాపతి, ఉప సభాపతి, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు. వికసిత్ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా అందరం సమష్టిగా అడుగులు వేద్దామని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిపాలన రథం సక్రమ మార్గంలో పరుగులు తీయడంలో భాగస్వాములైన చీఫ్ సెక్రటరీ, స్పెషల్ చీఫ్ సెక్రటరీలు, ముఖ్యకార్యదర్శులు, హెచ్ ఓ డీలు, జిల్లా కలెక్టర్లు, సంయుక్త కలెక్టర్లు, ఇతర ఐఏఎస్ అధికారులు, రాష్ట్ర సచివాలయ అధికారులు, ఉద్యోగులు, జిల్లా, డివిజన్, మండల, గ్రామ స్థాయి అధికారులు, ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు మేలు చేస్తూ, ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖాభివృద్ధికి అందరూ మరింత అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని ఆయన ఆకాంక్షించారు. ఇటీవల ప్రమోషన్లు పొందిన ఐఏఎస్ అధికారులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణలో నిమగ్నమైన డీజీపీ, ఏడీజీ, ఐజీలు, రేంజ్ డీఐజీలు, సిటీ పోలీస్ కమిషనర్లు, జిల్లా ఎస్పీలు, ఏఎస్పీలు, డివిజన్, సర్కిల్ అధికారులు, ఎస్సైలు, కానిస్టేబుల్స్, రిజర్వ్, బెటాలియన్ సిబ్బంది, హోమ్ గార్డులకి మనస్ఫూర్తిగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యం

### అమరజీవి జలధారలు' కార్యక్రమంతో నీటి సంరక్షణ
### గిరిజన గ్రామాల అభివృద్ధికి 'అడవి తల్లి బాట'
### డిప్యూటి సిఎం కార్యాలయం ప్రకటన విడుదల

అమరావతి,జనవరి1(శ్రీచక్ర) గ్రామీణ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని కూటమి ప్రభుత్వం ముందుకెళ్తుందని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ప్రజలకు అమోదయోగ్యమైన సంస్కరణలను తమ ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. ప్రజల సమస్యలకు పరిష్కారం చూపుతూ, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా కూటమి సర్కార్ పరిపాలన కొనసాగుతోందని స్పష్టం చేశారు. పల్లె పండగ 2.0 కార్యక్రమం ద్వారా గ్రామాల్లో రెట్టింపు అభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు చర్యలు చేపట్టామని వివరించారు. మౌలిక వసతుల అభివృద్ధి, పరిశుభ్రత, హరిత కార్యక్రమాలు, తదితర అంశాలతో గ్రామీణ ప్రాంతాల్లో సమగ్ర మార్పు తీసుకురావడమే తమ ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్యానించారు. ఎపీలోని ఐదు జిల్లాల పరిధిలో 'అమరజీవి జలధారలు' కార్యక్రమం ద్వారా నీటి వనరుల సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, సాగునీటి లభ్యత మెరుగుపరిచేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. దీని ద్వారా రైతులకు స్థిరమైన ప్రయోజనం చేకూరనుందని వెల్లడించారు. మారుమూల గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేకంగా 'అడవి తల్లి బాట' కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. గిరిజన ప్రాంతాలకు రహదారులు, మౌలిక సదుపాయాలు అందించడం ద్వారా విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పుకొచ్చారు. వన్యప్రాణి సంరక్షణలో భాగంగా 'హనుమాన్ ప్రాజెక్టు' ద్వారా అడవులు, జంతు సంపద రక్షణకు చర్యలు చేపట్టామని వెల్లడించారు. ముఖ్యంగా ఏనుగుల బెడదను నియంత్రించేందుకు కుంకీలు, ఏఐ సాంకేతికతను వినియోగిస్తున్నామని తెలిపారు. మానవ ? వన్యప్రాణి సంఘర్షణకు శాశ్వత పరిష్కారం దిశగా ముందడుగు వేస్తున్నామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కార్యాలయ అధికారులు పేర్కొన్నారు. ఉద్యోగులకు



పదోన్నతులు కల్పిస్తూ, ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందేలా తమ పాలన కొనసాగుతోందని తెలిపారు. పరిపాలనా సంస్కరణలతో పాటు సంక్షేమం, అభివృద్ధి రెండింటికీ సమతుల్యత కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. 2025లో పవన్ కల్యాణ్‌కు కేటాయించిన శాఖలపై తనదైన ముద్ర స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సహకారం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వం, పవన్ కల్యాణ్ కార్యాచరణతో ఏపీ అన్ని రంగాల్లో మంచి ఫలితాలు సాధిస్తుందని చెప్పుకొచ్చారు. గ్రామీణాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సాగుతున్న కూటమి ప్రభుత్వ పాలన రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తోందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కార్యాలయ అధికారులు పేర్కొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

### నేటినుంచి జిల్లాల వారిగా పాస్ పుస్తకాల అందజేత
### మంత్రి అనగాని సత్య ప్రసాద్ వెల్లడి

అమరావతి,జనవరి1(శ్రీచక్ర) పాస్ పుస్తకాల పంపిణీపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలను మీడియాకు మంత్రి అనగాని సత్య ప్రసాద్ వెల్లడించారు. శుక్రవారం నుంచి జిల్లాల వారిగా పాస్ పుస్తకాలను అందజేస్తామని ప్రకటించారు. ఆయా




మండలాల వారీగా ఓ షెడ్యూల్ ఇస్తామని స్పష్టం చేశారు. ఆ పాస్ పుస్తకాల్లో తప్పులు ఉంటే వెంటనే తెలియ చేయాలని, ఇంటికి వచ్చి అధికారులు సరి చేస్తారని చెప్పుకొచ్చారు. రెవెన్యూ క్లినిక్‌లు అన్ని జిల్లాల్లో విస్తరించి భూ సమస్యలకు పరిష్కారం చూపుతామని వివరించారు. ఈ సంవత్సరం భూమి నామ సంవత్సరంగా ఉంటుందని వెల్లడించారు. సమస్యలు పరిష్కారం అవ్వడంతో పాటు తప్పు చేసిన వారిని శిక్షిస్తామని హెచ్చరించారు. నూతన సంవత్సరం వేళ ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని 5 రకాల భూములను 22ఏ జాబితా నుంచి తొలగించింది. ఈ మేరకు నూతన సంవత్సరంలో రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తొలి సంతకం చేశారు. మిగిలిన 4 రకాల భూములపై త్వరలో జీవోఎంలో చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. ప్రైవేట్ భూములను 22ఏ జాబితా నుంచి పూర్తిగా తొలగించినట్లు మంత్రి చెప్పారు. ప్రైవేట్ పట్టా భూములకు ఎవరు దరఖాస్తు చేసుకున్నా అధికారులు దానిని సుమోటోగా తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రస్తుత, మాజీ సైనిక ఉద్యోగుల భూములకు సంబంధించిన పత్రాలు ఉంటే నిషిద్ధ జాబితా నుంచి తొలగించాలన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల భూములను కూడా 22ఏ నుంచి తొలగించాలని ఆదేశించారు. రైతులు, భూ యాజమానుల హక్కులను రక్షించడమే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని మంత్రి అన్నారు

## గిన్నిస్ రికార్డు దిశగా..

### 3 కోట్లు దాటిన రిజిస్ట్రేషన్లు

విద్యార్థులకు మార్గనిర్దేశనం కోసం ప్రధాని మోదీ ఆధ్వర్యంలో ప్రారంభమైన పరీక్షా పే చర్చా కార్యక్రమం మరో గిన్నిస్ రికార్డును నెలకొల్పే దిశగా దూసుకెళుతోంది. ఇప్పటికే 3 కోట్ల మందికి పైగా ఈ కార్యక్రమానికి రిజిస్టర్ చేసుకున్నారు. జనవరి 11 వరకూ రిజిస్ట్రేషన్లు కొనసాగనున్నాయి. కార్యక్రమానికి రిజిస్టర్ చేసుకున్న వారిలో 2.85 కోట్ల మంది విద్యార్థులు, 17 లక్షల మంది టీచర్లు, 3.49 లక్షల మంది తమ పేర్లను ఈ 8వ ఎడిషన్ కార్యక్రమం కోసం ఇప్పటివరకూ రిజిస్టర్ చేసుకున్నారు. డిసెంబర్ 30 నాటికి మూడు కోట్ల పైచిలుకు రిజిస్ట్రేషన్‌లతో ఈ కార్యక్రమం చారిత్రక మైలురాయిని చేరుకుందని కేంద్ర విద్యాశాఖ ఎక్స్ వేదికగా ప్రకటించింది. 2025 ఎడిషన్‌లో 3.53 కోట్ల మంది రిజిస్టర్ చేసుకుని గిన్నిస్ రికార్డును సృష్టించిన విషయం తెలిసిందే 2018లో ఈ కార్యక్రమం ప్రారంభమైన విషయం తెలిసిందే. ఎంపికైన విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొని నేరుగా ప్రధాని నుంచి మార్గనిర్దేశనం పొందొచ్చు. లక్ష్య సాధన, కలల సాకారం దిశగా నిలకడగా ఎలా ముందుకు సాగాలనే విషయంలో ప్రేరణ పొందొచ్చు. ఎగ్జామ్స్‌ను ఓ వేడుకలా ఎలా ఆస్వాదించాలి, స్వాతంత్ర్య సమరయోధుల సేవలు, పర్యావరణ పరిరక్షణ, క్లీన్ ఇండియా అంశాల నేపథ్యంలో




## ఎపిలో రికార్డుస్థాయిలో మద్యం అమ్మకాలు

### రూ.172 కోట్ల విలువ కలిగిన మద్యం విక్రయం

అమరావతి,జనవరి1(శ్రీచక్ర) :న్యూఇయర్ వేడుకల సందర్భంగా మందుబాబులు అరుదైన రికార్డు సృష్టించారు. డిసెంబర్ 31వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మద్యం విక్రయాలు గణనీయంగా పెరిగాయి. ఈ మేరకు ఇందుకు సంబంధించిన వివరాలను ఎక్సైజ్ అధికారులు వెల్లడించారు. బుధవారం ఒక్కరోజులో రూ.172 కోట్ల విలువ కలిగిన మద్యం అమ్మకాలు జరిగాయని చెప్పుకొచ్చారు. ఈ విక్రయాల్లో 2,20,719 కేసుల మద్యం, 95,026 కేసుల బీరు విక్రయించినట్లు వివరించారు. గత ఏడాదితో పోలిస్తే రూ.60 కోట్లమేర ఎక్కువగా మద్యం తాగారు లిక్కర్ ప్రియులు. గత సంవత్సరం డిసెంబర్ 31వ తేదీన రూ.112 కోట్ల విలువ కలిగిన మద్యం మాత్రమే విక్రయించారు. 2024 డిసెంబర్ 31లో 1,26,128 మద్యం కేసులు, 68,754 బీర్ కేసులు మాత్రమే అమ్మకమయ్యాయి.గత సంవత్సరం కంటే గణనీయంగా పెరిగాయని ఎక్సైజ్ అధికారులు చెబుతున్నారు. ఈ సంవత్సరం మద్యం వినియోగం పెరుగుదల కారణంగా రాష్ట్ర ప్రభుత్వానికి పన్నుల రూపంలో గణనీయమైన ఆదాయం లభించిందని ఎక్సైజ్ అధికారులు వెల్లడించారు. మద్యపాన ప్రియుల వినియోగం, ప్రత్యేకంగా హాలీడే సీజన్, కొత్త సంవత్సర వేడుకలు, పార్టీలు వంటి సందర్భాల్లో పెరుగుతునట్లు అంచనా వేశారు. దీని ప్రకారం రాష్ట్రంలో పబ్‌లు, బార్లు, రెస్టారెంట్లు, మార్కెట్లలో మద్యం వినియోగం సాధారణ కంటే ఎక్కువగా ఉందని తెలిపారు.

## కూటమి ప్రభుత్వంపై కెసిఆర్ అక్కసు

### చంద్రబాబును అంతా అభినందిస్తే తట్టుకోలేరా
### కెసిఆర్, జగన్‌ల తీరుపై మండిపడ్డ మంత్రి ఆనం

నెల్లూరు,జనవరి1(శ్రీచక్ర) : కూటమి ప్రభుత్వం రాకతో రామరాజ్యం ఆరంభమైందని... ఎవరూ అడ్డుకోలేరని మంత్రి ఆనం రామనారాయాణ రెడ్డి స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వంపై కేసీఆర్ విమర్శలు చేయడం బాధేసిందన్నారు. చంద్రబాబు స్టేట్స్‌మెన్ అని ప్రపంచమంతా కీర్తిస్తుందని.. కేసీఆర్‌కు నచ్చితే ఎంత? నచ్చకుంటే ఎంత? అంటూ మంత్రి వ్యాఖ్యలు చేశారు. గురువారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. అలాగే దుర్మార్గమైన పనులతో, నిస్సిగ్గుగా కూటమి ప్రభుత్వంపై బురదజల్లే ప్రతిపక్షం ఉండటం దురదృష్టకరమని మండిపడ్డారు. నాలుగున్నర దశాబ్దాలుగా ప్రత్యక్ష రాజకీయాల్లో కొనసాగుతున్నామని అన్నారు. 2025లో కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందించిందని.. ప్రభుత్వంలో తానూ భాగస్వామిగా ఉండటం ఆనందాన్ని ఇచ్చిందన్నారు. నిన్న ఏడాది చివరి రోజు ఆనందంగా గడిచిపోయిందని... చివరి రోజు కూడా మెరుగైన సేవలు అందించామని చెప్పారు. కొందరు నేతలు, అధినాయకులు సోషల్ మీడియాని అడ్డుపెట్టుకుని ప్రభుత్వంపై బురద జల్లాలని చూశారని మండిపడ్డారు. కొత్త సంవత్సరంలో కూడా ప్రజలకు మెరుగైన పాలన అందుతుందని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అమ్మ ఒడి ద్వారా రూ.10,090 కోట్లు పంపిణీ జరిగిందన్నారు. స్త్రీశక్తి పథకం కింద మహిళల ఉచిత బస్సు ప్రయాణాలకి రూ.వెయ్యి కోట్లకి పైగా ప్రభుత్వం ఖర్చు చేసిందని తెలిపారు.అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.46 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.6310 కోట్లు జమ చేసిందన్నారు. అలాగే దీపం పథకం – 2 ద్వారా 2 కోట్ల గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇచ్చామని.. ఇందుకోసం ప్రభుత్వం రూ.2684 కోట్లు వెచ్చించిందని తెలిపారు. ఎన్‌టీఆర్ భరోసా ఫించన్లకు గత ఏడాది రూ.33 వేల కోట్లు పంపిణీ చేసిందన్నారు.



## రేషన్ షాపుల ద్వారా గోధుమపిండి పంపిణీ

### ప్రారంభించిన పౌరసరఫరాలశాఖ ఎండీ ఢిల్లీ రావు

విజయవాడ,జనవరి1(శ్రీచక్ర) రేషన్ దుకాణాల ద్వారా గురువారం నుంచి ప్రజలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోధుమపిండి పంపిణీని ప్రారంభించింది. ఈ మేరకు ఈ పంపిణీ కార్యక్రమాన్ని పౌరసరఫరాలశాఖ ఎండీ ఢిల్లీ రావు, కలెక్టర్ కలెక్టర్ లక్ష్మీశా, జాయింట్ కలెక్టర్ ఇలాక్కియా ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు ఢిల్లీ రావు. నేటి నుంచి రేషన్ షాపుల ద్వారా ప్రజలకు అదనంగా నిత్యావసర వస్తువులు అందజేస్తున్నామని తెలిపారు. బియ్యం, పంచదారతో పాటు, గోధుమపిండి, జొన్నలు కూడా ఇస్తున్నామని వెల్లడించారు. ఇటీవల సీఎం నారా చంద్రబాబు నాయుడు అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించినప్పుడు ప్రజలకు నాణ్యమైన గోధుంపిండి తక్కువ ధరకు ఇవ్వాలని సూచించారని ప్రస్తావించారు. తమ ఉన్నతాధికారులు ఎఫ్‌సీఐతో కో ఆర్డినేట్ చేసుకుని 1850 టన్నుల గోధుమపిండి ప్రతి నెలా వచ్చేలా మాట్లాడారని తెలిపారు. మంచి ప్యాకింగ్‌తో చక్కీ గోధుమపిండిని ప్రజలకు కిలో రూ. 20లకే అందజేస్తున్నామని వెల్లడించారు. ప్రతి శాంపిల్‌ను తమ క్వాలిటీ వింగ్ పరిశీలించిన తర్వాతే ప్యాకింగ్ చేయించారని చెప్పుకొచ్చారు.17లక్షల కార్డు హోల్డర్స్‌కు ఇచ్చేందుకు ఇప్పుడు స్టాకు ఉందని తెలిపారు. జిల్లా కేంద్రాలతో పాటు, ఆ తర్వాత ఇతర ప్రాంతాల్లో కూడా ఈ గోధుమపండి అందజేస్తామని వివరించారు. ఇప్పుడు ఆరు జిల్లాల్లో అమలు చేస్తున్నామని, వచ్చే నెల మరో రెండు జిల్లాల్లో అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఏపీ ప్రభుత్వం అందిస్తున్న ఈ సదుపాయాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఢిల్లీ రావు సూచించారు.రేషన్ షాపుల ద్వారా ప్రజలకు ఈరోజు నుంచి చక్కీ గోధుమపిండి పంపిణీ చేస్తున్నామని కలెక్టర్ లక్ష్మీశా తెలిపారు.

# సంపాదకీయం

## వడివడిగా టాప్ 3 అడుగులు..

భారత్ 4.18 ట్రిలియన్ డాలర్ల జీడీపీతో జపాన్‌ను అధిగమించి ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిచింది. 8.2 శాతం వృద్ధి రేటుతో ప్రపంచంలోనే వేగంగా వృద్ధి చెందుతున్న దేశంగా గుర్తింపు పొందిన భారత్.. 2030 నాటికి జర్మనీని సైతం వెనక్కి నెట్టి మూడో స్థానానికి చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. దేశీయ వినియోగం, ప్రభుత్వ సంస్కరణలే ఈ చారిత్రక విజయానికి ప్రధాన కారణాలుగా నిలిచాయని నిపుణులు చెబుతున్నారు.ప్రపంచ ఆర్థిక ముఖచిత్రంపై భారత్ సరికొత్త చరిత్ర సృష్టించింది. తన అద్భుతమైన వృద్ధి పథంతో జపాన్‌ను వెనక్కి నెట్టి.. ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటన విడుదల చేస్తూ.. దేశ ఆర్థిక బలం 4.18 ట్రిలియన్ డాలర్లకు చేరుకుందని స్పష్టం చేసింది. ఇప్పటివరకు అమెరికా, చైనా, జర్మనీ తొలి మూడు స్థానాల్లో ఉన్నాయి. మరోవైపు.. మూడో స్థానంలో ఉన్న జర్మనీని వెనక్కి నెట్టేందుకు భారత్ ఉవ్విళ్లూరుతోంది.ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అమెరికా అగ్రస్థానంలో కొనసాగుతోంది. రెండో స్థానంలో చైనా ఉంది. తాజాగా జపాన్‌ను అధిగమించిన భారత్ నాలుగో స్థానానికి చేరుకుని.. ఇక మూడో స్థానంలో ఉన్న జర్మనీకి గట్టి పోటీనిస్తోంది. 2025-26 ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో భారత్ 8.2 శాతం అద్భుతమైన వృద్ధిని సాధించింది. అంతర్జాతీయంగా వాణిజ్య అనిశ్చితులు ఉన్నప్పటికీ.. దేశీయంగా ప్రైవేట్ వినియోగం భారీగా పెరగడం, పటిష్టమైన ఆర్థిక సంస్కరణల వల్ల ఈ విజయం సాధ్యమైందని కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.ఇదే వేగాన్ని కొనసాగిస్తే.. రాబోయే 2.5 నుంచి 3 ఏళ్లలోనే జర్మనీని వెనక్కి నెట్టి.. 2030 నాటికి 7.3 ట్రిలియన్ డాలర్ల జీడీపీతో భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా అవతరించడం ఖాయమని నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా భారత్ తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంది. అంతర్జాతీయ సంస్థలైన వరల్డ్ బ్యాంక్, ఐఎంఎఫ్, మూడీస్ కూడా భారత ఆర్థిక వృద్ధిపై ప్రశంసలు కురిపించాయి.ద్రవ్యోల్బణం నియంత్రణలో ఉండటం, నిరుద్యోగిత శాతం తగ్గడం, ఎగుమతులు భారీగా పెరగడం వంటి అంశాలు దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచాయి. రాబోయే నాలుగేళ్లలో అంటే 2030 నాటికి భారత్ 7.3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీతో ప్రపంచంలో మూడో అతిపెద్ద ఎకానమీగా ఎదుగుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే ఈ వేగవంతమైన పురోగతి అమెరికా, చైనా వంటి దేశాల్లో ఆందోళనలు రేకెత్తిస్తున్నాయి. భారత్ జీడీపీ పెరుగుదల రేటు ప్రపంచంలో అగ్రస్థానంలో ఉండటం ఈ మార్పుకు కారణం.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత ఆర్థిక వ్యవస్థను 'స్థిరంగా లేని' డెడ్ ఎకానమీ అని విమర్శించారు. ట్రంప్ వ్యాఖ్యలకు మన దేశంలోని విపక్ష నేతలు వంత పాడారు. అయిత ఎవరేమన్నా.. దేశ ఆర్థిక పురోగతి మాత్రం ఆగడం లేదు. వేగంగా దూసుకుపోతోంది.భారత ఆర్థిక బలోపేతాన్ని అడ్డుకోవాలనే ఉద్దేశంతో అమెరికా అధిక టారిఫ్‌లు విధించింది. ఇది రెండు దేశాల మధ్య వాణిజ్య సంబంధాల్లో పెరిగిన ఉద్రిక్తతలకు సూచిక. చైనా కూడా అంతర్గత సమస్యలు, సరిహద్దు విషయాల్లో భారత్‌ను రెచ్చగొడుతోంది. పొరుగు దేశాలైన పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లను ఉత్తేజపరచడం ఈ వ్యూహంలో భాగమే.భారత ప్రభుత్వం రక్షణ, ఆర్థిక రంగాల్లో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెంచుతోంది. స్వయం సమృద్ధి, ఆధునికీకరణ కార్యక్రమాలు దేశ ఆర్థిక స్థిరత్వాన్ని బలోపేతం చేస్తున్నాయి. ఈ ప్రయత్నాలు ప్రపంచ శక్తులకు ఇబ్బంది కలిగిస్తున్నాయి. భారత్ పొరుగు దేశాల్లో ప్రభావం పెంచుకునేందుకు కృషి చేస్తున్నారు.అమెరికా, చైనా భారత ఆర్థిక ఆవిష్కరణలను సహించలేకపోతున్నాయి. పొరుగు దేశాలపై పన్నులు, రాజకీయ ఒత్తిడి ద్వారా భారత్‌ను అడ్డుకోవాలని ప్రయత్నాలు జరుగుతున్నాయి. అయినప్పటికీ భారత్ అడుగులు ఆపకుండా ముందుకు సాగుతోంది. 2030 నాటి మూడో స్థానం ఈ పోరాటంలో విజయానికి చిహ్నం.2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంతో.. దేశ స్వాతంత్ర్య శతాబ్ది వేడుకల నాటికి ఎగువ మధ్య ఆదాయ దేశంగా ఎదగాలని భారత్ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలో బలమైన నిర్మాణాత్మక సంస్కరణలు, సామాజిక పురోగతి దిశగా భారత్ అడుగులు వేస్తోంది. ఇక భారత్ ఇకపై కేవలం విదేశీ సహాయం పొందే దేశం కాదు. గత కొన్ని సంవత్సరాలుగా ఒక ప్రధాన ప్రపంచ శక్తిగా అవతరించింది. అనేక దేశాలకు ఆర్థిక సహాయం, రుణాలను అందిస్తోంది. బడ్జెట్ గణాంకాల ప్రకారం.. భారత్ నుండి అత్యధిక ఆర్థిక సహాయం పొందిన దేశం భూటాన్. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భూటాన్ దాదాపు రూ.2,068.56 కోట్ల సహాయం పొందింది. అయితే ఈ మొత్తం గత సంవత్సరం కంటే కొంచెం తక్కువ. 2023-24లో భూటాన్ కోసం సవరించిన సంఖ్య రూ.2,398.97 కోట్లు. భూటాన్ తర్వాత నేపాల్, మాల్దీవులు, మారిషస్ వంటి దేశాలు భారతదేశం సహాయ జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాయి.భూటాన్‌కు రూ.2,068.56 కోట్లు, నేపాల్‌కు రూ.700 కోట్లు, మాల్దీవులకు రూ.400 కోట్లు ఇచ్చింది. అదనంగా మారిషస్‌కు రూ.370 కోట్లు, మయన్మార్‌కు రూ.250 కోట్లు, శ్రీలంకకు రూ.245 కోట్లు కేటాయించారు. ఆఫ్ఘనిస్తాన్, ఆఫ్రికన్ దేశాలు రూ.200 కోట్లు అందుకోగా, బంగ్లాదేశ్ రూ.120 కోట్లు, సీషెల్స్ రూ.400 కోట్లు, లాటిన్ అమెరికన్ దేశాలు రూ.300 కోట్లు అందుకుంటాయి.మనం అనేక దేశాలకు రుణాలు ఇవ్వడంతో పాటు ఇతర దేశాల నుంచి మనం కూడా రుణాలు తీసుకుంటున్నాం. మార్చి 2020 చివరి నాటికి భారతదేశం బాహ్య రుణం దాదాపు రూ.558.5 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఇది ప్రధానంగా వాణిజ్య రుణాలు, డిపాజిట్ల నుండి పెద్ద మొత్తంలో సహకారం కారణంగా ఉంది. కోవిడ్ మహమ్మారి సమయంలో భారతదేశం ఓూఓఇ రంగం, ఆరోగ్యం, విద్య వంటి కీలకమైన సేవలకు మద్దతు ఇవ్వడానికి ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు నుండి కూడా రుణాలు తీసుకుంది.

## ఆంగ్ల కొత్త సంవత్సర వేడుకల్లో.. మంత్రాలయం టీడీపీ ఇన్చార్జ్ ఎన్ . రాఘవేంద్ర రెడ్డి

మంత్రాలయం, జనవరి 1,(శ్రీచక్ర ) : నియోజకవర్గం కేంద్రమైన మంత్రాలయంలో మంత్రాలయం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి ఇంటి ఆవరణలో ఆంగ్ల కొత్త సంవత్సర వేడుకలు టీడీపీ పార్టీ నాయకులు , కార్యకర్తలు , అభిమానులు మధ్య గురువారం ఘనంగా జరుపుకున్నారు. ముందుగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, టీడీపీ పార్టీ మండల అధ్యక్షులకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఆయనకు శాలువా కప్పి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపారు.మంత్రాలయం నియోజకవర్గం ప్రజలకు సందేశం ఇస్తూ అందరూ ఆయురారోగ్యాలతో, సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో సుఖ జీవనం సాగించాలని ఏడుకొండల వెంకటేశ్వర స్వామిని, రాఘవేంద్ర స్వామిని ప్రార్థిస్తున్నానని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కె పవన్ కళ్యాణ్ సారథ్యంలో స్వర్ణాంధ్ర ప్రదేశ్ దిశగా అభివృద్ధి పథంలో దూసుకు వెళుతుందని వాల్మీకి లక్ష్మన్న తెలిపారు. ఈ 2026 కొత్త సంవత్సరంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని సంక్షేమ పథకాలు సూపర్ గా అమలు చేస్తున్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అలాగే మంచాల



సొసైటీ చైర్మన్ ఎన్. రామకృష్ణ రెడ్డి , మాజీ సర్పంచ్ ఎన్. రఘునాథరెడ్డి , టీడీపీ యువ నాయకులు ఎన్. రాకేశ్ రెడ్డి , ఎన్. రాజారెడ్డి లు టీడీపీ ముఖ్య నాయకులు , కార్యకర్తలు అభిమానులు శాలువా కప్పి , పూలమాలలు వేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు వరదరాజులు ,ఎంపిటిసి బోయ వెంకటేష్ , మండల సెక్రెటరీ కమ్మసాలి నరసింహ ,మంచాల సొసైటీ డైరెక్టర్ చాపల నాగేష్ ,జిల్లా అధికార ప్రతినిధి చావిడి వెంకటేష్ , ఎల్ఎల్సి వైస్ చైర్మన్ మాలపల్లి చంద్ర ,కల్లుదేవకుంట సహకార సంఘం డైరెక్టర్ లక్ష్మన్న ,మాజీ జెడ్పీటీసీ లక్ష్మయ్య , నాయకులు అశోక్ రెడ్డి రాఘవేంద్ర హై స్కూల్ చైర్మన్ నత్తనేలు ,మాధవరం చాకలి రాఘవేంద్ర ,నాలుగు మండల టీడీపీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దేశానికి సేవ చేసిన జవాన్లతో కలిసి నూతన సంవత్సర సంబరాలు ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ చైర్మన్ డాక్టర్ మహబూబ్ వలి



మార్కాపురం జనవరి 1 శ్రీ చక్రమార్కాపురం పట్టణంలోని జై జవాన్ మాజీ సైనికుల సంక్షేమ సంఘ భవనంలో గురువారం ఘనంగా నిర్వహించిన నూతన సంవత్సరం వేడుకల్లో ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన తనతోటి మాజీ సైనికులతో కలిసి స్నేహపూర్వక వాతావరణంలో నూతన సంవత్సరాన్ని ఆనందంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో భాగంగా మార్కాపురం మాజీ సైనికుల సంఘ అధ్యక్షుడికి కేక్ తినిపించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.డాక్టర్ షేక్ మహబూబ్ వలి మాట్లాడుతూ దేశ రక్షణ కోసం అంకితభావంతో సేవలందించిన మాజీ సైనికుల త్యాగాలు అమూల్యమని కొనియాడారు. సమాజం వారి సేవలను ఎప్పటికీ గుర్తుంచుకొని, వారికి తగిన గౌరవం మరియు సహకారం అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.అదేవిధంగా ఉమ్మడి ప్రకాశం జిల్లా మీడియా మిత్రులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు జిల్లా ప్రజానీకానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు మాజీ సైనికులు పాల్గొని వేడుకలను మరింత ఉత్సాహంగా నిర్వహించారు.

## రాష్ట్ర ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు. తెలిపినవైసీపీ మైనారిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్,



మార్కాపురం జనవరి 1 శ్రీ చక్రమార్కాపురం..రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు అని వైసీపీ మైనారిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు..ఈ సందర్భంగా వైసీపీ నేత సయ్యద్ గౌస్ మోహిద్దీన్ మాట్లాడుతూ గత సంవత్సరం జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ,కొత్త సంవత్సరంలో కొత్త ఆశలు, కొత్త లక్ష్యాలతో ముందుకు సాగాలని అభిలషించారు.. ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందం,ఆరోగ్యం,శాంతి వెల్లివిరియాలని ఆకాంక్షించారు.నూతన సంవత్సరం ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకురావాలని,దేశం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే ప్రజల సంక్షేమం, సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా పనిచేయాలని సూచించారు. కొత్త సంవత్సరం ప్రతి కుటుంబానికి సుఖసంతోషాలను అందించాలని,యువతకు మంచి అవకాశాలు లభించాలని,రైతులు, కార్మికులు సహా అన్ని వర్గాల ప్రజలకు శుభ ఫలితాలు అందాలని ఆయన ఆకాంక్షించారు..

## జనసేన పార్టీ కార్యాలయంలో కోలాహలంగా చంద్రశేఖర్ కు శుభాకాంక్షలు వెల్లువ.పోటెత్తిన అధికారులు, కూటమి శ్రేణులు.





రామచంద్రపురం, జనవరి 1( శ్రీచక్ర)2026 నూతన సంవత్సరం పురస్కరించుకుని రామచంద్రపురం పట్టణంలో జనసేన పార్టీ కార్యాలయంలో ఆపార్టీ ఇంచార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు జనం పోటెత్తారు దీంతో ఆ ప్రాంగణం కోలాహలంగా మారింది. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు నియోజకవర్గ నలుమూల నుండి జనసేన పార్టీ శ్రేణులు, అభిమానులు కూటమి పార్టీకి చెందిన పలువురు ప్రముఖులు కలిసేందుకు భారీ సంఖ్యలో అధికారులు, కూటమి పార్టీ నాయకులు, తరలివచ్చారు.ఉదయం నుంచే పార్టీ కార్యాలయంలో జనసేన శ్రేణులు సందడి మొదలు కావడం జనం పోటెత్తడంతో ఆ ప్రాంగణం జనసంద్రంగా



మారింది. ఇక్కడకు వచ్చిన వారఅందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ చంద్రశేఖర్ శుభాకాంక్షలు స్వీకరించారు. ఆయన ఆప్యాయత ఆప్యాయత పట్ల శ్రేణులు , అభిమానులు ఆదికారులు ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. అలాగే వివిధ శాఖల అధికారులు తరలివచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంతరాయ్, పెదబాబు,జనసేన కాజులూరు మండల యూత్ అధ్యక్షులు కూనపురెడ్డి శివకృష్ణ, కోలంక సొసైటీ అధ్యక్షులు బొండా వెంకట నరసింహా నాయుడు,జగన్నాథగిరి సొసైటీ అధ్యక్షులు కొండమూరి సత్యనారాయణ, సంపత్, వెల్ల సురేష్ ,శలపాక దొరబాబు ,ఆయా మండలాల అధ్యక్ష కార్యదర్శులు, పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు,ఆయా గ్రామాల సర్పంచులు, డిసీలు, నేటి సంఘాల అధ్యక్షులు సొసైటీల చైర్ పర్సన్స్, పర్సన్స్ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు భారీగా తరలివచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.

## క్రొత్త పట్టాదారు పాస్ బుక్ లు పంపిణీ...,

### కోట తాహసిల్దార్ కటారి.జయ జయ రావు...,




కోట : జనవరి 1 (శ్రీ చక్ర):అర్హులైన వారికి క్రొత్త పాస్ బుక్ లు మంజూరు చేయడం జరిగిందని కోట తాహసిల్దార్ కటారి.జే జే రావు తెలిపారు.ఈ సందర్భంగా గురువారం స్థానిక తాహసిల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మొదటి విడత లో భాగంగా నాలుగు గ్రామాలను రీ సర్వే జరపడం జరిగిందని అందులో భాగంగా నెల్లూరు పల్లి కొత్తపాలెం గ్రామానికి చెందిన 173 మందికి పానుబుక్కులు మంజూరుకు సిద్ధంగా ఉన్నాయని,అదేవిధంగా లక్ష్మక్క కండ్రిగ గ్రామానికి చెందిన 109 మందికి పాస్ బుక్ లు నూతనంగా మంజూరు కావడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయా పానుబుక్కులను రెండవ,మూడవ తేదీలలో నెల్లూరు పల్లి కొత్తపాలెంలో పంపిణీ చేస్తామని, లక్ష్మక్క కండ్రికలో ఐదు,ఆరవ తేదీల్లో పంపిణీ చేస్తామన్నారు.ఈ సందర్భంగా రైతులందరూ రెవెన్యూ అధికారులకు అందుబాటులో ఉండి పాత పాసుబుక్ లను రెవెన్యూ కార్యాలయానికి అందజేసి నూతన పాస్ బుక్ లను తీసుకోవాలన్నారు .

## కోట లో నూతన సంవత్సర సంబరాలు



కోట: జనవరి 1 (శ్రీ చక్ర): కోట మండలంలో నూతన సంవత్సర శుభ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు,నాయకుల గృహాలలో ఘనంగా నూతన సంవత్సర సంబరాలు జరుపుకున్నారు .ఈ సందర్భంగా రెవిన్యూ కార్యాలయంలో తాహసిల్దార్ కటారి.జయ జయ రావు,పోలీస్ స్టేషన్ లో ఎస్సై పవన్ కుమార్,ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో దిలీప్ కుమార్ నాయక్,విద్యాశాఖ కార్యాలయంలోఎంఈఓ1శిరీష,ఎం ఈ ఓ 2 దారా. మస్తానయ్య ను సిబ్బంది కేక్ కట్ చేసి పూల మాలలు వేసి స్వీట్లు పంచి సంబరాలుజరుపుకున్నారు.అదేవిధంగాతిన్నెలపూడి గ్రామపంచా యతీలోని టిడిపి మహిళా నాయకురాలు గండవరం.సుష్మా రెడ్డిని స్థానిక నాయకులు, కార్యకర్తలు,తిన్నెల పూడి అభిమానులు శాలువా కప్పి బొకే అందజేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ఇమ్మడి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన



మార్కాపురంజనవరి1శ్రీచక్రమార్కాపురంజనసేన నియోజక వర్గం ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ కు బొకే ఇచ్చి కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన మిరియాల వాసుప్రియ పిన్ని బోయిన లక్ష్మీరాజ్యం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శీనునూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు

## నూతన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టిన డిపిఆర్ఓ ఓబులేష్ డిపిఆర్ఓ ను శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ కమిషనర్ నారాయణరావు

మార్కాపురం జనవరి 1 శ్రీ చక్రమార్కాపురం జిల్లాలోని తర్లుపాడు రోడ్డు గల ఆర్ అండ్ ఆర్ నూతన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం డిఆర్ఓ ఓబులేష్ 2026 నూతన సంవత్సర సందర్భంగా బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన వెంటనే సుంకేసుల వెలుగొండ నిర్వాసితులు కలిసి తమ సమస్యని పరిష్కరించ వలసిందిగా కోరారు. వెలుగొండ నిర్వాసితులు సమస్యని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అలాగే ప్రభుత్వ కార్యాలయాలు అన్ని పేర్లు కూడా మార్కాపురం జిల్లాగా మార్చవలసింది గా జిల్లా కలెక్టర్ రాజబాబు ఆదేశించారు. మార్కాపురం జిల్లా వాసులకు వెలుగొండ ప్రాజెక్టు తమ చిరకాల కోరికను కూడా వెలుగొండ ప్రాజెక్ట్ ఈ సంవత్సరం డిసెంబర్ కి పూర్తి చేస్తామని అన్నారు. మార్కాపూర్ జిల్లా వాసులకి తమ సమస్యలు పరిష్కరించుటకు జిల్లా యంత్రాంగం అంతా కూడా సిద్ధం చేశారని జిల్లా కలెక్టర్ రాజాబాబు తెలిపారు. అనంతరం మార్కాపురం మున్సిపాలిటీ కమిషనర్ నారాయణ డిఆర్ఓ విభూషణ్ కలిసి శాలువా తో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



## కార్మికుల అభ్యున్నతికి అత్యంత ప్రాధాన్యత నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



కర్నూలు, జనవరి 1 (శ్రీచక్ర): నగరపాలక సంస్థలో పనిచేస్తున్న కార్మికుల అభ్యున్నతికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. గురువారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని తన నివాస కార్యాలయంలో కార్మికులకు మిఠాయి బాక్సులు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకన్నా ముందు కమిషనర్ తన సతీమణి పి.చంద్రకళతో కలిసి కార్మికులకు అల్పాహారం వడ్డించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజారోగ్యం, ప్రాథమిక మానవ అవసరాలను సమర్థవంతంగా తీర్చడంలో కార్మికుల పాత్ర అమూల్యమైనదని పేర్కొన్నారు. అందుకే వారి సంక్షేమానికి నగరపాలక సంస్థ ఎప్పుడూ వెనకాడలేదన్నారు. కార్మికులకు వేతనాలు, కిట్లు వంటి సదుపాయాలు సకాలంలో అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని తెలిపారు. నూతన సంవత్సర వేడుకలను కార్మికులతో కలిసి జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా కార్మికుల అభ్యున్నతికి చట్టపరిధిలో సాధ్యమైన అన్ని సౌకర్యాలు ఎటువంటి జాప్యం లేకుండా కల్పించేందుకు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.అదేవిధంగా తహశీల్దార్ రవికుమార్, అదనపు కమిషనర్ ఆర్.జి.వి.కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ యన్.చిన్నరాముడు, కార్యదర్శి నాగరాజు, డిసిపి వెంకటరమణ, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగశివ ప్రసాద్, ఇంచార్జి ఎస్.ఈ. శేషసాయి, అకౌంట్స్ ఆఫీసర్ మురళి, ఎగ్జామినర్ సుబ్రహ్మణ్యం, ఆర్ఓలు జునైద్, ఇశ్రాయేలు, డిప్యూటీ తహశీల్దార్ ధనుంజయ, సూపరింటెండెంట్లు సుబ్బన్న, రామకృష్ణ, మంజూర్ బాష, వివిధ శాఖల అధికారులు, కార్పొరేటర్లు కమిషనర్‌కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## రాఘవేంద్ర స్వామి సన్నిధిలో కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి.



మంత్రాలయం , జనవరి 1,(శ్రీచక్ర) :మంత్రాలయం రాఘవేంద్ర స్వామి దర్శనార్థం నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి గురువారం మంత్రాలయం చేరుకున్నారు. వారికి మఠం అధికారులు స్వాగతం పలికారు. ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకుని అనంతరం రాఘవేంద్ర స్వామి మూల బృందావనికి హారతి ఇచ్చారు.పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థులు, కావలి ఎంఎల్ఏ కావ్య క్రృష్ణా రెడ్డికి శేష వస్త్రం, ఫలమంత్ర అక్షింతలు ఇచ్చి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ధార్మిక అధికారి శ్రీ పతి ఆచార్, సహాయ పిఆర్ఓ వ్యాసరాజా ఆచార్, విజయేంద్ర ఆచార్, రాఘవేంద్ర తదితరులు ఉన్నారు.

## శ్రీమఠంలో కన్నడ నటుడు జగ్గేష్..



మంత్రాలయం , జనవరి 1,(శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్ర స్వామి దర్శనార్థం కర్ణాటక రాష్ట్ర ప్రముఖ కన్నడ సినీ నటుడు, ఎంపీ జగ్గేష్ గురువారం మంత్రాలయం చేరుకున్నారు. మఠం అధికారులు స్వాగతం పలికారు. ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకుని అనంతరం రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. పీఠాధిపతి సుబుబేంద్ర తీర్థులు ఫలమంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు. కన్నడ నటుడు శోభరాజ్ కూడా రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో సహాయ మేనేజ్ ఐపీ నరసింహా మూర్తి, మేనేజర్ మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్ కొణాపూర్, సహాయ పిఆర్ఓ వ్యాసరాజా ఆచార్, రాఘవేంద్ర తదితరులు ఉన్నారు.

## కర్నూలు జిల్లా జడ్జి , కర్నూలు రేంజ్ డిఐజిలను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన డిఐజి విక్రాంత్ పాటిల్

### డీఐజిగా పదోన్నతి స్వీకరించిన విక్రాంత్ పాటిల్

### అభినందనలు తెలిపిన జిల్లా జడ్జి , కర్నూల్ రేంజ్ డిఐజి





కర్నూలు, జనవరి 1 (శ్రీచక్ర): కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఎస్పీ స్థాయి నుండి డీఐజీగా గురువారం పదోన్నతి స్వీకరించారు. ఈ సందర్భంగా గురువారం జిల్లా జడ్జి కబర్థిని , కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ లను డిఐజి విక్రాంత్ పాటిల్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. డీఐజీగా పదోన్నతి స్వీకరించిన విక్రాంత్ పాటిల్ కి జిల్లా జడ్జి , కర్నూల్ రేంజ్ డిఐజి అభినందనలు తెలియజేశారు. అనంతరం జిల్లా పోలీసు కార్యాలయంలో విక్రాంత్ పాటిల్ ని అడిషనల్ ఎస్పీలు , డీఎస్పీలు, సిఐలు , ఆర్ ఐలు, ఎస్సైలు, ఆర్ ఎస్ ఐ లు , డిపిఓ మినిస్టిరియల్ సిబ్బంది , ఇతర శాఖల సిబ్బంది కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో డిఐజి విక్రాంత్ పాటిల్ , కర్నూల్ ఏపీఎస్పీ 2 వ బెటాలియన్ కమాండెట్ దీపికా పాటిల్ కలిసి కుటుంబ సమేతంగా కేక్ కట్ చేసి స్పెషల్ బ్రాంచ్ సిబ్బందికి , క్యాంపు కార్యాలయంలోని సిబ్బందికి నూతన సంవత్సరనీ శుభాకాంక్షలు తెలిపారు.

## మంత్రాలయంలో పోటెత్తిన భక్త జనం



మంత్రాలయం, జనవరి 1,(శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనార్థం భక్తులు పోటెత్తారు. గురువారం ఆంగ్ల నూతన సంవత్సరం మొదటి రోజు కావడంతో భక్తులు వివిధ రాష్ట్రాల నుంచి మంత్రాలయం కు వివిధ వాహనాల్లో చేరుకున్నారు. అధిక సంఖ్యలో భక్తులు మంత్రాలయం చేరడంతో పుర వీదులు, మఠం ప్రాకారం, కారిడార్ లలో భక్తులతో కిక్కిరిసి పోయింది.భక్తులు ముందుగా గ్రామ దేవత శ్రీ మంచాలమ్మను దర్శించుకుని, శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనానికి భక్తులు క్యూలైన్ లలోబారులు తీరారు. మాధవరం, ఎమ్మిగనూరు, నాగలదిన్నె రోడ్లలో వాహనాల రద్దీ విపరీతంగా పెరిగింది. రద్దీ పెరగడంతో భక్తులు, ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.రోడ్లపై వాహనాలు నిలిచిపోవడంతో తీవ్ర ట్రాఫిక్ సమస్య ఏర్పడింది.



# జిల్లా అభివృద్ధికి కష్టపడి పని చేద్దాం

### అధికారులకు పిలుపునిచ్చిన జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

### జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ లను కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన వివిధ శాఖల అధికారులు, సిబ్బంది














కర్నూలు, జనవరి 01 (శ్రీచక్ర ): నూతన సంవత్సరంలో కర్నూలు జిల్లా అభివృద్ధికి మనమందరం సమిష్టిగా కష్టపడి పని చేద్దామని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులకు పిలుపునిచ్చారు. ఆంగ్ల నూతన సంవత్సర సందర్భాన్ని పురస్కరించుకొని.... గురువారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, జిల్లా అధికారులు, ఇతర సిబ్బంది జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాను ప్రగతి పథంలో నడిపేందుకు జిల్లా అధికారులంతా కష్టపడి పని చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆశయాల కనుగుణంగా నూతన సంవత్సరంలో జిల్లా అభివృద్ధికి, సమిష్టిగా నూతనోత్తేజంతో పనిచేద్దామని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే జాయింట్ కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ ను జిల్లా అధికారులు, రెవిన్యూ శాఖ అధికారులు, సిబ్బంది కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ఆంగ్ల కొత్త సంవత్సర వేడుకల్లో..మంత్రాలయం జనసేన పార్టీ ఇన్చార్జి, రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ,రాష్ట్ర అధ్యక్షులు వాల్మీకి బి లక్ష్మన్న



మంత్రాలయం, జనవరి 1,(శ్రీచక్ర) : నియోజకవర్గం కేంద్రమైన మంత్రాలయంలో మంత్రాలయం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్,రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు వాల్మీకి బి లక్ష్మన్న ఇంటి ఆవరణలో ఆంగ్ల కొత్త సంవత్సర వేడుకలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. ముందుగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, జనసేన పార్టీ మండల అధ్యక్షులకు, జనసేనపార్టీ నాయకులకు, కార్యకర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ మంత్రాలయం నియోజకవర్గం ప్రజలకు సందేశం ఇస్తూ అందరూ ఆయురారోగ్యాలతో, సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో సుఖ జీవనం సాగించాలని ఏడుకొండల వెంకటేశ్వర స్వామిని, రాఘవేంద్ర స్వామిని ప్రార్థిస్తున్నానని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కె పవన్ కళ్యాణ్ సారథ్యంలో స్వర్ణాంధ్ర ప్రదేశ్ దిశగా అభివృద్ధి పథంలో దూసుకు వెళుతుందని వాల్మీకి లక్ష్మన్న తెలిపారు. ఈ 2026 కొత్త సంవత్సరంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని సంక్షేమ పథకాలు సూపర్ గా అమలు చేస్తున్నారని వాల్మీకి బి లక్ష్మన్న ధీమా వ్యక్తం చేశారు. అనంతరంజాలాడి జైపాల్ కొత్త సైకిల్ మోటార్ను వాల్మీకి బి లక్ష్మన్న చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెద్ద పెడబూర్ జనసేన పార్టీ మండల అధ్యక్షులు జి బజారి ( అబ్రహం ), కోసిగి జనసేన పార్టీ మండల అధ్యక్షులు సి వీరారెడ్డి, కౌతాళం మండల నాయకులు చిన్న, ఎర్రి స్వామి, వై నాగేష్, ఈరన్న, ఏసోబు మరియు కోసిగి మండలం నుంచి కరీం స్వామి, నరసింహులు, పెద్ద కడబూర్ మండలం నుంచి పెద్ద కదూరు సింగల్ విండో డైరెక్టర్ ఎస్ అనిమేష్, ఉపాధ్యక్షుడు ఆలీ భాష, ప్రభుదాస్, లింగన్న, జైపాల్, బంగారయ్య,మంత్రాలయంమండలం నుంచి మంత్రాలయంమండల జనసేన పార్టీ అధ్యక్షులు బివి రవిచంద్ర, మిడిల్దిన్ని రాగు, గిడ్డయ్య, పవన్, దుల్లయ్య, వెంకటేష్, అడవి రాగు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## దళిత యువకులపై దాడి..

**-ముగ్గురికి గాయాలు -ఒకరి పరిస్థితి విషమం..**

**-పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు**

**-చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలింపు**





మంత్రాలయం ,జనవరి 1, (శ్రీచక్ర) : దళిత యువకులపై దాడి జరిగిన సంఘటన గురువారం వెలుగు చూసింది. బాధితులు తెలిపిన వివరాల మేరకు, మంత్రాలయం మండలం బూదురు గ్రామానికి చెందిన దళిత యువకులు రామతీర్థం. విజయ్ రామతీర్థం చక్రవర్తి అలియాస్ చిన్న, బుధవారం అర్ధరాత్రి చికెన్ కోసం బస్టాండ్ లో ఉన్న చికెన్ షాప్ కు వెళ్లారు.అక్కడే ఉన్న చాకలి నరేష్ ల మధ్య మాట మాట పెరిగి కొట్టుకోవడంతో ముగ్గురు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. బాధితులు మంత్రాలయం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అనంతరం చికిత్స నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లినట్లు సమాచారం.

# బీజేపీలోకి దువ్వాడ...




శ్రీకాకుళం, జనవరి 1, దువ్వాడ శ్రీనివాస్ బీజేపీలో చేరుతారా? ఇప్పుడు అదే ప్రయత్నంలో ఉన్నారా? పొలిటికల్ వర్గాల్లో ఇదే చర్చ నడుస్తోంది. ప్రస్తుతం దువ్వాడ శ్రీనివాస్ పై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సస్పెన్షన్ వేటు వేసింది. త్వరలో ఆయనపై శాశ్వత బహిష్కరణ జరుగుతుందని ప్రచారం నడుస్తోంది. శ్రీకాకుళం జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలుగా ఉన్న ధర్మాన బ్రదర్స్ పై సంచలన వ్యాఖ్యలు చేస్తున్నారు దువ్వాడ. గతంలో కుటుంబ వ్యక్తిగత వివాదాల నేపథ్యంలో పార్టీ ఆయన పై సస్పెన్షన్ వేటు వేసింది. అయితే దీని వెనుక ధర్మాన బ్రదర్స్ హస్తం ఉందన్నది దువ్వాడ అనుమానం. ఇప్పుడు ఆ బాధతోనే ధర్మాన బ్రదర్స్ పై నిప్పులు చెరుగుతున్నారు దువ్వాడ శ్రీనివాస్. అయితే ఇప్పుడు దువ్వాడ శ్రీనివాస్ పై శాశ్వత బహిష్కరణ వేటు వేయాలని డిమాండ్ అధినేత పై పెరుగుతోంది. అదే జరిగితే దువ్వాడ ప్రయాణం ఎటు అనేది ఒక చర్చ.దువ్వాడ శ్రీనివాస్ తనపై సస్పెన్షన్ వేటుపడినా.. జగన్మోహన్ రెడ్డి విషయంలో గౌరవభావంతోనే ఉన్నారు. ఇప్పటికీ ఆయన విషయంలో గౌరవాన్ని ప్రదర్శిస్తూ వస్తున్నారు. కానీ శాశ్వత బహిష్కరణ చేస్తే మాత్రం దువ్వాడ శ్రీనివాస్ మరింత స్వతంత్రంగా వ్యవహరించే అవకాశం ఉంది. అయితే ఇండిపెండెంట్ గా నిలిచి ధర్మాన కుటుంబాన్ని ఎదుర్కొంటానని చెబుతున్న ఏదో ఒక రాజకీయ పార్టీ ఇప్పుడు ఆయనకు అవసరం. అలాగని టిడిపి తో పాటు జనసేనలో చేరలేరు. ఒకవేళ దువ్వాడ శ్రీనివాస్ చేరుతానన్న అక్కడ చేర్చుకునే పొజిషన్ లేదు. అయితే ఇప్పుడు ఆయనకు కనిపిస్తోంది బిజెపి మాత్రమే. అయితే ఆ పార్టీలో చేరడం కూడా అంత సులువు కాదు. ఎందుకంటే కింజరాపు ఫ్యామిలీ అనుమతి లేనిదే బిజెపిలో కూడా ఎంట్రీ కష్టమే.అయితే జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని దెబ్బతీయాలంటే దువ్వాడ శ్రీనివాస్ లాంటి నేతను బిజెపిలో చేర్పించాలి. కానీ ఆయన ధర్మాన ఫ్యామిలీతో పాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేయాల్సి ఉంటుంది.

# కొత్త ఏడాది కొత్త వ్యూహాలు

విజయవాడ, జనవరి 1,వైసీపీ అధినేత వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత కన్నూమిన్నూ కానరాలేదు. కొత్త విధానాలతో ముందుకు వెళ్లాలని నిర్ణయించారు. ఎవరి సలహాయో తెలియదు కాని సోషల్ ఇంజినీరింగ్ పేరుతో ప్రధానమైన కులాలను తమ వైపునకు తిప్పుకోవాలని జగన్ ప్రయత్నించారు. అందుకే అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నామస్మరణలు చేస్తూ మిగిలిన సామాజికవర్గాలను మర్చిపోయారన్నది వైసీపీ నేతలే చేస్తున్న విమర్శ. అందుకే రాష్టరంలోని కొన్ని బలమైన సామాజికవర్గాలు పార్టీకి దూరమయ్యాయని, ఫలితంగానే పదకొండు సీట్లకు పరిమితమయ్యాయని వారు బాహాటంగా చెబుతున్నారు. లబ్దిదారుల ఎంపికతో పాటు నగదు బదిలీకి కూడా ప్రధమ ప్రాధాన్యం ఇవ్వడం వల్లనే జగన్ పార్టీ మొన్నటి ఎన్నికల్లో విఫలమయిందంటున్నారు? వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక కుల రాజకీయాలను తమకు అనుకూలంగా మార్చుకునే ప్రయత్నించేసింది. అన్ని కులాలను దగ్గరకు తీసుకోవాలన్న లక్ష్యంతో ప్రధాన సామాజికవర్గాలకు దూరమయింది. ఎన్నికల్లో అన్ని రకాలుగా పార్టీకి ఉపయోగపడిన వారిని మాత్రం పక్కన పెట్టింది. మరొక వైపు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నినాదంచేస్తూనే సామాజిక న్యాయం వైపు అడుగులు వేస్తున్నట్లు కనిపించింది. బీసీ, ఎస్సీ, ఎస్టీలకు మంత్రి పదవులు ఇవ్వడం, నామినేటెడ్ పదవుల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించడం ద్వారా అణగారిన వర్గాల్లో ఒక కొత్త ఆశను రేకెత్తించింది. కానీ అసలైన నిర్ణయాధికారం, ఆర్థిక లావాదేవీలు, పార్టీ యంత్రాంగంపై పట్టు మాత్రం రెడ్డి సామాజికవర్గం చేతుల్లోనే కేంద్రీకృతమై ఉండటంతో వారు కూడా ఎన్నికల నాటికి దూరమయ్యారుఅటు కాకుండా ఇటు కాకుండా అయినట్లయింది వైసీపీ పరిస్థితి. అందుకే ఎక్కువ మంది వైసీపీ నేతలు ఇప్పుడు వాస్తవంలోకి జగన్ వస్తేనే పార్టీని ప్రజలు ఆదరిస్తారంటున్నారు. బీసీ నినాదం ఎంతగా ఎత్తుకున్నా మొన్నటి ఎన్నికల్లో ఫలితం లేకుండా పోయిందని సొంత పార్టీ నేతల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి. లేకుంటే అదే రకమైన వ్యూహాలతో వెళితే ఈసారి కూడా భంగపాటు తప్పదన్న హెచ్చరికలు వినిపిస్తున్నాయి. ఒకవైపు క్యాడర్ లో ఆత్మవిశ్వాసం నింపుతూ మరొకవైపు అన్ని సామాజికవర్గాలను దగ్గరకు తీసుకునే ప్రయత్నం చేయడంతో పాటు రాజకీయాలను వ్యాపారంగా మార్చవద్దని కూడా చాలా మంది జగన్ కు సూచిస్తున్నారు. అలా అయితేనే పార్టీకి భవిష్యత్ ఉంటుందని, లేకుంటే ఉండదన్న హెచ్చరికలు బలంగా వినిపిస్తున్నాయి.

## రాష్ట్ర స్థాయి బాలల వైజ్ఞానిక ప్రదర్శనకు ఆత్మకూర్.ఎస్ గురుకుల విద్యార్థులు ఎంపిక

ఆత్మకూర్.ఎస్, జనవరి 01 : గత నెల 30, 31న రెండు రోజుల పాటు జరిగిన సూర్యాపేట జిల్లా బాలల వైజ్ఞానిక ప్రదర్శనలో సైన్స్ సుస్థిర వ్యవసాయం జూనియర్ విభాగంలో మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల గురుకుల ఆత్మకూర్.ఎస్ విద్యార్థులు ధనుష్, హేమంత్ జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతులు పొంది రాష్ట్ర స్థాయి బాలల వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికయ్యారు. వీరిని గురువారం గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్



జెల్లా వెంకటేశ్వర్లు, సైన్స్ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం అభినందించారు.తుంగతుర్తి మండలం పసునూరు గ్రామానికి చెందిన నరాల జయరాజ్, సంతోష దంపతుల కుమారులు నిఖిల్ శ్రీ, టోని ఆత్మకూర్.ఎస్ గురుకుల పాఠశాలలో చదువుతున్నారు. గత నెల 31న నిఖిల్ శ్రీ పుట్టినరోజును పురస్కరించుకుని మూడు వేల రూపాయల విలువ చేసే రెండు సీలింగ్ ఫ్యాన్లను పాఠశాలకు గురువారం వారు బహుకరించారు.

# మూడు మున్సిపాలిటీల గ్రేడ్ పెంపు

విజయవాడ, జనవరి 1, ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని మూడు మున్సిపాలిటీల గ్రేడ్ పెంచింది. ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. శ్రీ సత్యసాయి జిల్లా కదిరి మున్సిపాలిటీ గ్రేడ్‌ను.. స్పెషల్ గ్రేడ్ నుంచి సెలక్షన్ గ్రేడ్‌కు, తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు మున్సిపాలిటీని గ్రేడ్ 3 నుంచి గ్రేడ్1కు పెంచింది. అలాగే పశ్చిమ గోదావరి జిల్లా తణుకు మున్సిపాలిటీ హోదాను కూడా గ్రేడ్ 1 నుంచి సెలక్షన్ గ్రేడ్ పరిధిలోకి తీసుకువచ్చారు. ఈ నిర్ణయాలు తక్షణం అమల్లోకి వస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని మూడు మున్సిపాలిటీల గ్రేడ్ పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేశ్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. పశ్చిమ గోదావరి జిల్లా తణుకు మున్సిపాలిటీ హోదాను గ్రేడ్ -1 నుంచి సెలక్షన్ గ్రేడ్‌కు పెంచారు. 2022 సంవత్సరం నుంచి తణుకు మున్సిపాలిటీకి వచ్చిన ఆదాయ, వ్యయాలను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నారు. అలాగే స్పెషల్ గ్రేడ్ కింద ఉన్న శ్రీసత్యసాయి జిల్లా కదిరి మున్సిపాలిటీని సెలక్షన్ గ్రేడ్ కిందకు తెచ్చారు. గడచిన రెండు సంవత్సరాల కాలంలో కదిరి మున్సిపాలిటీకి వచ్చిన ఆదాయ, వ్యయాలను లెక్కలోకి తీసుకుని కదిరి మున్సిపాలిటీ హోదా పెంచారు.తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు మున్సిపాలిటీ హోదాను కూడా గ్రేడ్ 3 నుంచి గ్రేడ్ 1కి తెచ్చారు. 2021 నుంచి వచ్చిన లెక్కలను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు హోదా పెంపుపై నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ నిర్ణయం తక్షణం అమల్లోకి వస్తుందని ప్రభుత్వం ఉత్తర్వులలో స్పష్టం చేసింది. మరోవైపు మున్సిపాలిటీల గ్రేడ్లు పెంచడం వలన పట్టణం అభివృద్ధికి మరిన్ని నిధులతో పాటుగా అధికారాలు కూడా లభిస్తాయి.మున్సిపాలిటీల హోదా పెరగడం వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే గ్రాంట్లతో పాటుగా.. ఆర్థిక సంఘం నిధులు కూడా భారీగా పెరిగే అవకాశం ఉంది. అలాగే మున్సిపాలిటీ స్థాయి అనుసరించి.. కమిషనర్ హోదాతో పాటుగా సిబ్బంది సంఖ్య పెరిగి పరిపాలన వేగంగా జరిగేందుకు అవకాశాలు ఉన్నాయి.మున్సిపాలిటీలకు అధిక నిధుల కేటాయింపుతో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలు. తాగునీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ఎక్కువ నిధులు కేటాయించేందుకు అవకాశం ఏర్పడుతుంది. అలాగే పార్కులు, వైకుంఠధామాలు, ఓపెన్ జిమ్‌ల ఏర్పాటు కోసం కూడా ప్రత్యేకంగా నిధులు అందుతాయని అధికారులు చెప్తున్నారు. ఈ నేపథ్యంలో మున్సిపాలిటీల జనాభా, ఆదాయ, వ్యయాలను పరిగణలోకి తీసుకుని ఏపీ ప్రభుత్వం తణుకు, కదిరి, కొవ్వూరు మున్సిపాలిటీ హోదాను పెంచుతూ ఆదేశాలు జారీ చేసింది.

# రేణుకా కధ చాలా ఉంది

విశాఖపట్టణం, జనవరి 1, అనకాపల్లి జిల్లా నాతవరం పోలీసులు ఇటీవల ఓ గంజాయి ముఠాను అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. వీరిలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని రేణుక కూడా ఉన్న సంగతి తెలిసిందే. ఈ కేసులో రేణుక ప్రస్తుతం విశాఖ సెంట్రల్ జైలులో ఉంది. అయితే రేణుకకు సంబంధించి అనేక సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. రేణుక సాఫ్ట్‌వేర్ జాబ్ చేసినట్లు చెప్తున్నా.. ఆమె వ్యవహార శైలి నేపథ్యంలో పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అటు ఊరిజనం కూడా రేణుక బీటెక్ ఎక్కడ చదివిందో తెలియదని చెప్తున్నారు.అనకాపల్లి జిల్లాలో పోలీసులకు చిక్కిన గంజాయి స్మగ్లర్ రేణుక విషయంలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. సామాన్య రైతు కుటుంబంలో పుట్టిన రేణుక.. చిన్న వయసులోనే పక్కదారి పట్టినట్లు తెలిసింది. చిన్నప్పుడే నేరాలకు అలవాటు పడి.. గంజాయి స్మగ్లర్‌గా మారినట్లు తెలిసింది. సంతకవిటి మండలానికి చెందిన రేణుక 17 ఏళ్ల వయసులోనే చోరీలకు పాల్పడినట్లు ఆమె ఊరిజనం చెప్తున్నారు. అది బయటపెట్టారనే కోపంతో ఓ హత్య కూడా చేసినట్లు వెల్లడించారు. చిన్న వయసులో ఉన్నప్పుడు.. గ్రామంలోని ఓ ఇంట్లోకి చొరబడి బంగారం కాజేసిందట. బంగారు నగలను ఇంట్లో పెట్టి పొలానికి వెళ్లిన ఓ మహిళ ఇంట్లోకి దొంగగా ప్రవేశించిన రేణుక.. ఆ నగలను కాజేసినట్లు ఊరిజనం చెప్తున్నారు.రేణుక ఇంట్లోకి వెళ్లిన విషయాన్ని గమనించిన ఎదురింటావిడ.. చోరీ జరిగిన ఇంటి మహిళకు ఈ సంగతి తెలియజేసింది. దీంతో ఎదురింటావిడ మీద కోపం పెంచుకున్న రేణుక.. ఆమెకు ఉన్న ఒక్కగానొక్క కొడుకును గొంతు నులిమి చంపేసి.. మేడపై పడేసినట్లు గ్రామస్థులు చెప్తున్నారు. ఈ విషయంపై బాధిత కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారని వెల్లడించారు. ఈ కేసులో తాత్కాలికంగా ఊరట లభించటంతో.. రాజమండ్రిలో ఉంటున్న సోదరుడి ఇంటికి వలస వెళ్లినట్లు వివరించారు.అనంతరం రాజమండ్రి నుంచి బెంగళూరుకు రేణుక మకాం మార్చింది. బెంగళూరులో ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నట్లు ఊరిజనానికి చెప్తూ వచ్చింది. అయితే బీటెక్ చదివి సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తున్నానని చెప్పే రేణుక.. బీటెక్ ఎక్కడ చదివిందో తమకు తెలియదని ఊరిజనం చెప్తూ ఉండటం గమనార్హం. ఊర్లో ఉన్న తల్లిదండ్రులను చూసేందుకు కూడా గత పదేళ్ల నుంచి రాలేదని చెప్తున్నారు. ఓసారి సాలూరులో గంజాయి తరలిస్తూ పోలీసులకు చిక్కినట్లు సమాచారం ఉందని చెప్తున్నారు.మరోవైపు ఏజెన్సీ ప్రాంతంలో గంజాయిని కొనుగోలు చేసి.. ఇతర ప్రాంతాలకు అక్రమంగా తరలించే ముఠాలో రేణుక కొన్ని రోజులు పనిచేసినట్లు తెలిసింది. ఆ తర్వాత మరికొందరితో గ్యాంగ్ ఏర్పాటు చేసుకుని.. గంజాయిని ఏజెన్సీ ప్రాంతాల నుంచి చెన్నైకు చేర్చేవారని.. అక్కడి నుంచి సముద్ర మార్గంలో శ్రీలంక స్మగ్లర్లకు అమ్మేవారని తెలిసింది. మరోవైపు బీటెక్ చదివి ఐటీ జాబ్ చేశానని.. ఆ తర్వాత జాబ్ వదిలేసి గంజాయి దందాలోకి వచ్చినట్లు పోలీసుల వద్ద రేణుక చెప్పినట్లు సమాచారం. అయితే ఆమె వ్యవహార శైలిపై పోలీసులు అనుమానాలు వ్యక్తం చేస్తు?న్నారు.

# ఏపీని భయపెడుతున్న స్క్రబ్ టైఫస్..

## 2 వేలకు పైగా పాజిటివ్ కేసులు..

కాకినాడ, జనవరి 1, ఆంధ్రప్రదేశ్‌లో స్క్రబ్ టైఫస్ వ్యాధి కలకలం రేపుతోంది. ఇప్పటికే 22 మంది మరణించగా.. గడిచిన రెండేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2 వేలకు పైగా కేసులు నమోదయ్యాయి. చిత్తూరు జిల్లాలో అత్యధిక కేసులు నమోదవుతుండగా.. తర్వాత స్థానాల్లో తిరుపతి, కాకినాడ, విశాఖపట్నం జిల్లాలు ఉన్నాయి. గత కొన్ని రోజులుగా ఇక్కడ కూడా స్క్రబ్ టైఫస్ కేసులు పెరుగుతున్నాయి. అపరిశుభ్రత, అవగాహన లోపమే దీనికి కారణమని నిపుణులు చెబుతున్నారు. సకాలంలో గుర్తిస్తే ప్రాణాపాయం ఉండదని వైద్యులు సూచిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్క్రబ్ టైఫస్ వ్యాధి వణికిస్తోంది. రోజురోజుకు రాష్ట్రంలో స్క్రబ్ టైఫస్ కేసులు, మరణాలు గణనీయంగా పెరుగుతున్నాయి. అయితే ఏపీలో స్క్రబ్ టైఫస్ కేసులు గత రెండు సంవత్సరాల నుంచే నమోదవుతున్నా... అధికారికంగా మరణాలు సంభవించినట్లు వివరాలు లేవు. కానీ ఈ సంవత్సరం మాత్రం పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. ఇప్పటి వరకు ఏపీలో స్క్రబ్ టైఫస్ బారిన పడి 22 మంది మరణించారు. గత రెండేళ్ల నుంచి ఇప్పటి వరకు రాష్ట్రంలో 2 వేలకు పైగా పాజిటివ్ కేసులు నమోదు కాగా... అత్యధికంగా చిత్తూరు జిల్లాలో ఎక్కువ కేసులు నమోదయ్యాయి. రెండేళ్ల నుంచి ఏపీలో స్క్రబ్ టైఫస్ కేసులు నమోదు అవుతున్నాయి. 2023లో 548, 2024 సంవత్సరంలో 514 కేసులు నమోదు కాగా... ఈ సంవత్సరం ఇప్పటి వరకు 491 కేసులు నమోదయ్యాయి. మరో వైపు తిరుపతి జిల్లాలోనూ కేసులు పెరుగుతున్నాయి. కాకినాడ, విశాఖపట్నం జిల్లాలు కూడా ఆందోళనకర సంఖ్యలో స్క్రబ్ టైఫస్ కేసులు పెరుగుతున్నాయి.పరిసరాల అపరిశుభ్రత, అవగాహన లేమి స్క్రబ్ టైఫస్ వ్యాప్తికి ప్రధాన కారణాలు అంటున్నారు. అయితే స్క్రబ్ టైఫస్ వ్యాధిని సకాలంలో గుర్తిస్తే పెద్దగా సమస్య ఉండదని వైద్యులు చెబుతున్నారు. కానీ చాలామంది జ్వరానికి వాడే సాధారణ మందులు వాడి, పరిస్థితి తీవ్రమయ్యాకే ఆసుపత్రులకు వెళ్తున్నారని తెలిపారు. అందువల్లే ప్రాణాపాయం ఏర్పడుతోంది. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, వ్యాధి నివారణ చర్యలపై అవగాహన పెంచుకోవడం చాలా ముఖ్యం అంటున్నారు నిపుణులు.అపరిశుభ్ర పరిసరాలు, వ్యవసాయ ప్రాంతాలు, తేమ ఎక్కువగా ఉండే పొదల్లో తేవీటి పురుగు (చిగ్గర్ మైట్) ఎక్కువగా తిరుగుతుంది. దీని కాటు వల్లే స్క్రబ్ టైఫస్ వస్తుంది. ఈ పురుగు కొత్తది కాదని, ఏళ్లుగా ఉందని నిపుణులు చెబుతున్నారు. అయితే గత కొన్నాళ్లుగా ఈ పురుగు ఎందుకు ప్రమాదకరంగా మారిందనేది నిపుణులకు ఇంకా అంతుచిక్కడం లేదు. దేశవ్యాప్తంగా స్క్రబ్ టైఫస్ కేసులు నమోదవుతున్నా... ఆంధ్రప్రదేశ్‌లోనే మరణాలు నమోదు కావడం ఆందోళన కలిగిస్తోంది.స్క్రబ్ టైఫస్ కేసులు మరింత పెరుగుతుండటంతో... దీనిపై మరింత లోతుగా అధ్యయనం చేయడానికి, బ్యాక్టీరియాలోని రకాలను గుర్తించడానికి జీనోమ్ సీక్వెన్సింగ్ పరీక్షలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రతి సంవత్సరం ఒక అంటువ్యాధి ప్రజారోగ్యానికి సవాలుగా మారుతున్న నేపథ్యంలో... వైద్య రంగ నిపుణులను సలహాదారులుగా నియమించి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. తాజాగా, అంటువ్యాధుల నివారణకు జాతీయ వైద్య సంస్థలు, కీలక రంగాల నిపుణులతో ఒక ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను కూడా ఏర్పాటు చేసింది. ఈ టాస్క్‌ఫోర్స్ వ్యాధి నియంత్రణకు అవసరమైన సూచనలు, సలహాలు అందిస్తుంది.

## గోవిందనామ స్మరణతో మారుమ్రోగుతున్న తిరుమల


తిరుమల : శ్రీ శ్రీనివాస గోవిందా.. శ్రీ వేంకటేశా గోవిందా, గోవిందా హరి గోవిందా.. గోకుల నందా గోవిందా అంటూ భక్తుల నామస్మరణతో తిరుమల గిరులు మారుమ్రోగుతున్నాయి. వైకుంఠ ద్వార దర్శనం తో స్వామివారిని దర్శించుకుంటే ఆ దేవదేవుడు కరుణిస్తాడన్న నమ్మకంతో భక్తులు వైకుంఠపురానికి చేరుకుంటున్నారు. నిన్న స్వామివారిని 70,256 మంది భక్తులు దర్శించుకోగా 25,102 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 4.79 కోట్లు ఆదాయం వచ్చిందని టీటీడీ అధికారులు వివరించారు.

# నాల్కో ప్రకటనతో గిరిజనుల ఆందోళన

విజయనగరం,జనవరి 1 ఆంధ్ర, ఒరిస్సా సరిహద్దులోని కొటియా వివాదస్పద గ్రామాల్లో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కొటియా ప్రాంతంలో బాక్సైట్ తవ్వకాలు ప్రారంభిస్తామంటూ నాల్కో కంపెనీ చేసిన ప్రకటనతో అక్కడి గిరిజనులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వివాదాల్లో ఉన్న కొటియా భూభాగం ఏ రాష్ట్రానికి చెందిందో క్లారిటీ లేకుండా ఒరిస్సా అనుమతులు ఇవ్వడంపై కొటియావాసులు ఆందోళనకు దిగుతున్నారు. కొటియా ప్రాంతంలో ఎలాంటి కార్యకలాపాలు జరపకూడదని సుప్రీంకోర్టు స్టేటస్-కో ఉన్నప్పటికీ బాక్సైట్ తవ్వకాలు ఎలా సాధ్యమవుతాయని ప్రశ్నిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని పార్వతీపురం మన్యం జిల్లా, ఒడిశాలోని కోరాపుట్ జిల్లా సరిహద్దుల్లో ఉన్న ఈ ప్రాంతం అత్యంత విలువైన ప్రాంతం. ఈ ప్రాంతంలోని 22 గ్రామాలు ఏ రాష్ట్రానికి చెందుతాయన్నది దశాబ్దాలుగా కొనసాగుతున్న వివాదం. ఈ భూభాగం తమదంటే తమదంటూ ఇరు రాష్ట్రాలు కోర్టు మెట్లక్కాయి. దీంతో భూభాగం ఏ రాష్ట్రానికి చెందిందో పార్లమెంట్ నిర్ణయం తీసుకోవాలని అప్పటి వరకు ఈ ప్రాంతంలో ఇరు రాష్ట్రాల్లో ఏ రాష్ట్రం కూడా ఎలాంటి కార్యకలాపాలు చేపట్టకూడదని 1968 డిసెంబర్ 2న సుప్రీంకోర్టు స్టేటస్-కో ఉత్తర్వులు జారీ చేసింది. అప్పటి నుంచి యథాతథ స్థితి కొనసాగాల్సి ఉంది. అలా ఈ ప్రాంతవాసులకు ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు ఇవ్వొచ్చు కానీ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం మాత్రం కుదరదు.అలా ఇచ్చిన సుప్రీంకోర్టు ఉత్తర్వులను ఏపి ప్రభుత్వం అమలుచేస్తుంది.. కానీ ఒరిస్సా ప్రభుత్వం మాత్రం కోర్టు తీర్పుకు విరుద్ధంగా.. కొటియాను అన్నివిధాలా అభివృద్ధి చేస్తూ తమ అధీనంలోకి తీసుకునేలా దూకుడుగా ముందుకు వెళ్తుంది. ఇక్కడ ఉన్న 22 గ్రామాల్లో ఒడిశా ప్రభుత్వ భవనాలు, రోడ్లు ఇతర మౌలిక వసతులు కల్పిస్తూ ముందుకు వెళ్తుంది. అలాగే ఏపీ అధికారులు, ప్రభుత్వ సిబ్బంది ఈ ప్రాంతంలో ఏమైనా ప్రభుత్వ పథకాల కోసం వెళ్తే వారిని కొటియా గ్రామాల నుండి బలవంతంగా వెనక్కి పంపిస్తుంది. పలువురుపై కేసులు కూడా పెడుతుంది. ఈ క్రమంలోనే కొటియావాసులు సైతం తాము ఏపీతో ఉంటామని ఒడిశాలో ఉండమని ఆందోళనలు చేపడితే.. అలా ఆందోళనకు దిగిన వారిపై సైతం కేసులు పెడుతుంది ఒడిశా ప్రభుత్వం. అలా ఎప్పటికప్పుడు కొటియా ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తుతూనే ఉన్నాయి. ఈ క్రమంలోనే ఇప్పుడు తాజాగా బాక్సైట్ గనుల అంశం మళ్లీ కొటియాలో ఉద్రిక్త పరిస్థితులకు దారితీస్తుంది. 2026 కొత్త సంవత్సరంలో కొటియా సమీపంలోని పొట్టంగి ప్రాంతంలో సుమారు 660 హెక్టార్లు, అంటే దాదాపు 1750 ఎకరాల్లో నాల్కో సంస్థకు బాక్సైట్ తవ్వకాలు ప్రారంభించేందుకు ఒడిశా ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. దీంతో కొటియా ప్రాంత గిరిజనుల్లో ఒక్కసారిగా ఆందోళన మొదలైంది. కొటియా పరిధిలో నివసిస్తున్న గిరిజనుల్లో ఒక్కసారిగా భయం నెలకొంది. బాక్సైట్ తవ్వకాలు జరిగితే తమ గ్రామాల పరిస్థితి ఏంటి? పోడు వ్యవసాయం చేసుకొని బ్రతుకుతున్న తమ భూములు పరిస్థితి ఏంటి? తమ అటవీ హక్కులు, జీవనాధారం ఏమవుతాయన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తవ్వకాలు ఎలా చేస్తారని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అందుకు ఒడిశా ప్రభుత్వం ఎలా అనుమతిస్తుంది అని నిలదీస్తున్నారు.తవ్వకాలు చేస్తే మేం ఎక్కడికి వెళ్లాలి? ప్రభుత్వం మాకు ముందుగా చెప్పాలి కదా అని నిలదీస్తున్నారు. ఇదిలా ఉండగా, నాల్కో చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ బ్రిజేంద్ర ప్రతాప్ సింగ్ వచ్చే జూన్ నాటికి బాక్సైట్ తవ్వకాలను ప్రారంభించాలన్న లక్ష్యంతో ఉన్నామని వెల్లడించారు. ఒడిశాలోని పొట్టంగి ప్రాంతంలో బాక్సైట్ గనుల అభివృద్ధి ద్వారా అల్యూమినియం వ్యాపారాన్ని విస్తరించనున్నట్లు తెలిపారు. గనుల అభివృద్ధి బాధ్యతలను దిలీప్ బిల్డ్‌కాన్ సంస్థకు కూడా అప్పగించినట్టు చెప్పారు. కోరాపుట్ జిల్లా దామనోడి అల్యూమినా రిఫైనరీ సామర్థ్యాన్ని ప్రస్తుత 22.75 లక్షల టన్నుల నుంచి మరో 10 లక్షల టన్నులకు పెంచాలని నాల్కో లక్ష్యంగా పెట్టుకుంది. ముడి పదార్థాల కోసం ఒడిశా ప్రభుత్వం నుంచి సుమారు 697 హెక్టార్ల భూమిని 50 సంవత్సరాలకు లీజుకు తీసుకున్నట్టు వెల్లడించారు. అలా నాల్కో చైర్మన్ ఇచ్చిన స్టేట్మెంట్ తో గిరిజనులు ఆందోళనలో పడ్డారు. సుప్రీంకోర్టు స్టేటస్‌కో ఉన్న కొటియా పరిధిలో ఈ తవ్వకాలు చట్టబద్ధమేనా? 22 గ్రామాలపై ఎలాంటి ప్రభావం పడనుంది? అటవీ హక్కుల చట్టం, గ్రామసభ అనుమతులు తీసుకున్నారా? లేదా? అవేమీ లేకుండా నాల్కో సంస్థకు ఎలా అనుమతులు ఇచ్చింది? నాల్కో సంస్థ ఎలా త్రవ్వకాల పై ప్రకటిస్తుంది? అన్న అనేక అంశాల పై ఒడిశా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు స్పష్టత ఇవ్వలేదు. అయితే మరోసారి దూకుడుగా వెళ్తున్న ఒడిశా ప్రభుత్వ వ్యవహారం పై ఏపి ప్రభుత్వం స్పందించాలని అంటున్నారు ఏపి మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర. ఏపికి చెందిన భూములను ఒడిశా ఎలా అనుమతులు ఇస్తుంది? సుప్రీంకోర్టు స్టేటస్ కో ఉన్నప్పటికీ ఒడిశా ఎలా ఏకపక్షంగా వ్యవహరించి నాల్కో సంస్థకు బాక్సైట్ తవ్వకాలకు అనుమతి ఇస్తారు అని మండిపడుతున్నారు.

## విమానం టేకాఫ్‌కు ముందు పైలట్ వద్ద మద్యం వాసన.. అరెస్ట్

విమానం టేకాఫ్‌కు ముందు పైలట్ వద్ద మద్యం వాసన రావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఈ ఘటన కెనడా లోని వాంకోవర్ ఎయిర్‌పోర్టులో గత వారం చోటు చేసుకోగా.. ఇప్పుడు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.ఎయిర్ ఇండియా కు చెందిన విమానం ఎ186 గత నెల 23న వాంకోవర్ ఎయిర్‌పోర్టు నుంచి ఢిల్లీకి రావాల్సి ఉంది. విమానం టేకాఫ్ కోసం రన్‌వేపై సిద్ధంగా ఉంది.




ప్రయాణికులు కూడా అందులో ఎక్కి కూర్చున్నారు. అయితే, ఆ విమానాన్ని నడపాల్సిన పైలట్ వద్ద మద్యం వాసన రావడాన్ని విమానాశ్రయ సిబ్బంది గమనించారు. వెంటనే అధికారులను అప్రమత్తం చేశారు. అలర్ట్ అయిన ఎయిర్‌పోర్టు అధికారులు.. పైలట్‌కు బ్రీత్ అనలైజర్ టెస్ట్ చేశారు. అయితే, ఆ టెస్ట్‌లో అతను విఫలమయ్యాడు. ఇక వెంటనే అతడిని అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై కెనడియన్ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.మరోవైపు ఈ వ్యవహారంపై ఎయిర్ ఇండియా స్పందించింది. ఈ ఘటన కారణంగా విమానం ఆలస్యం కావడంపై ప్రయాణికులకు క్షమాపణలు చెప్పింది. అంతేకాదు, భద్రతా ప్రొటోకాల్స్‌ను పరిగణనలోకి తీసుకొని వేరే పైలట్‌కు బాధ్యతలు అప్పగించినట్లు తెలిపింది. నిబంధనల ఉల్లంఘనను ఎట్టి పరిస్థితుల్లోను సహించబోమని స్పష్టం చేసింది.

# మందు కొట్టేటప్పుడు స్టఫ్ ఏం తీసుకుంటున్నారు - ఇవి తింటే? సేఫ్..!!



ప్రస్తుత కాలంలో మందు తాగేవారి సంఖ్య పెరిగింది. ఆనందంగా ఉన్నా లేదా బాధతో ఉన్నా కూడా చాలా మంది ఆల్కహాల్ తాగుతుంటారు. ఒక్కసారి మందుకు అలవాటైన తర్వాత క్రమంగా ఆ మత్తుకు బానిసలైపోతారు. మందు తాగడం వల్ల దీర్ఘకాలంలో ఎన్నో రకాల హెల్త్ ప్రాబ్లమ్స్ వస్తాయి. అయితే, కొంతలో కొంత మందు తాగడం వల్ల కలిగే నష్టాన్ని తగ్గించుకునేందుకు తాగేటప్పుడు, తాగిన తర్వాత హెల్దీ ఫుడ్ తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. అసలు లిక్కర్ తీసుకునే సమయంలో ఏం తీసుకోవాలి... ఏం తీసుకోకూడదో స్పష్టత ఇస్తున్నారు. మద్యం సేవించేటప్పుడు ఆహారం తప్పక తీసుకోవాలి. దీని వలన అనేక ప్రయోజనాలు ఉన్నాయి. మద్యం సేవించేటప్పుడు ఆహారం తీసుకోవడం వలన ఆల్కహాల్ నెమ్మదిగా రక్తప్రవాహంలోకి చేరుతుంది. దీనివల్ల త్వరగా మత్తు ఎక్కదు. మద్యం తాగితే కడుపు లైనింగ్‌ను చికాకు పెట్టవచ్చు. ఆహారం తీసుకోవడం వలన కడుపు లైనింగ్ రక్షించబడుతుంది. మద్యం శరీరాన్ని డీహైడ్రేట్ చేస్తుంది. కొన్ని ఆహార పదార్థాలు శరీరానికి అవసరమైన నీటిని అందిస్తాయి. మద్యం శరీరంలోని పోషకాలను తగ్గిస్తుంది. కొన్ని ఆహార పదార్థాలు ఆ పోషకాలను తిరిగి అందిస్తాయి. ఈ సమయంలో సరైన ఆహారం తీసుకోవడం వలన మరుసటి రోజు వచ్చే హ్యాంగోవర్‌ను తగ్గించవచ్చు. మద్యం తాగేటప్పుడు ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారాలు తీసుకోవాలి. చికెన్, చేపలు, గుడ్లు, పనీర్ , కాయధాన్యాలు వంటి ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారాలు ఆల్కహాల్ శోషణను నెమ్మదిస్తాయి. మందు తాగేటప్పుడు వేయించిన, జిడ్డుగల ఆహారాలు తీసుకోరాదు. ఈ ఆహారాలు జీర్ణం చేసుకోవడానికి కష్టంగా ఉంటాయి. ఉప్పు ఎక్కువగా ఉండే ఆహారాలు డీహైడ్రేషన్‌ను పెంచుతాయి. తీపి పదార్థాలు రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతాయి, ఇది ఆల్కహాల్ ప్రభావంతో మరింత తీవ్రమవుతుంది. కారం ఎక్కువగా ఉండే ఆహారాలు కడుపుని చికాకు పెట్టవచ్చు. మందు తాగిన తర్వాత కూడా కొన్ని ఆహార పదార్థాలు తీసుకోవడం మంచిది. ముఖ్యంగా నీరు, కొబ్బరి నీరు, పండ్ల రసాలు , తేలికగా జీర్ణమయ్యే ఆహారాలు తీసుకోవడం వలన శరీరం కోల్పోయిన నీటిని, పోషకాలను తిరిగి పొందుతుంది. అయితే మద్యం సేవించడం ఆరోగ్యానికి హానికరం. మితంగా మద్యం సేవించడం మంచిది. గర్భిణీ స్త్రీలు, కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నవారు మద్యం సేవించకూడదు. ఏదైనా ఆరోగ్య సమస్య ఉంటే వైద్యుడిని సంప్రదించడం మంచిది. ఈ సమాచారం సాధారణ అవగాహన కోసం మాత్రమే. ఏదైనా సందేహం ఉంటే నిపుణుల సలహా తీసుకోవడం మంచిది.

# సెలబ్రేషన్స్ కోసం బెస్ట్ ఛాయిస్..
# "మటన్ బోటి ఫ్రై" ట్రై చేస్తారా.. !

వేడుకలు, కార్యక్రమాల్లో మాంసాహార వంటకాలకు ప్రత్యేక స్థానం ఉంటుంది. చికెన్, మటన్, ఫిష్, రొయ్యలు.. ఇలా ఎన్నో రకాలు ఉన్నా కూడా "మటన్ బోటి"కి మాత్రం సపరేట్ ఫ్యాన్స్ ఉంటారు. బోటిని శుభ్రం చేయడం కాస్త కష్టమైన పని అయినా.. సరిగ్గా వండితే మాత్రం లొట్టలేసుకుంటూ తినాల్సిందే అనడంలో సందేహం అక్కర్లేదు. దీని తయారీకి సమయం పట్టినప్పటికీ, లభించే అద్భుతమైన రుచి పడిన శ్రమనంతా మర్చిపోయేలా చేస్తుంది. సాధారణంగా బోటీ ఫ్రైని రొట్టె, గారెలు లేదా వేడి అన్నంతో ఆస్వాదిస్తారు. మేక లేదా గొర్రె పేగులతో చేసే ఈ బోటీ ఫ్రైని సరిగ్గా శుభ్రపరిచి, సరిగ్గా వండితే రుచి అద్భుతంగా ఉంటుంది.



అయితే బోటి సరిగ్గా క్లీన్?అవ్వకపోయినా, పర్ఫెక్ట్?గా ఫ్రై చేయకపోయినా నీచు వాసన వస్తుంది. అయితే ఇకపై ఆ సమస్య లేకుండా ఉండేలా బోటీని ఎలా క్లీన్?చేసుకోవాలి? నాటు స్టైల్ బోటీ ఫ్రైని ఇంట్లోనే తయారు చేసుకునే విధానం, కావాల్సిన పదార్థాల వివరాలు సహా తయారు చేసే విధానం మీకోసం ప్రత్యేకంగా.. చేసే విధానం.. ఒక బౌల్?లో బోటీ తీసుకొని అందులో ఉప్పు, జొన్న పిండి, నిమ్మరసం, ఉల్లిపాయ ముక్కలు వేసి బాగా ప్రెస్?చేస్తూ కలుపుకోవాలి. సుమారు 5 నుంచి 10 నిమిషాల పాటు వీటిని కలుపుకున్న తర్వాత వాటర్?తో వాష్?చేసి మరో గిన్నెలోకి తీసుకోవాలి. ఫ్లల్ 'మటన్ కర్రీ'.. 31బబి దావత్ స్పెషల్..!" ఆ తర్వాత క్లీన్?చేసుకున్న బోటీలో కొద్దిగా పసుపు, బోటీ మునిగేంతవరకు వాటర్?పోసి కలిపి మూత పెట్టి స్టవ్?మీద పెట్టి మీడియం ఫ్లేమ్?లో 6 విజిల్స్?వచ్చే వరకు ఉడికించుకుని స్టవ్?ఆఫ్?చేయాలి. కుక్కర్?ఆవిరిపోయిన తర్వాత మూత తీసి నీటిని వడకట్టాలి. కావాలనుకుంటే బొంతపై ఉండే పొట్టు తీసుకోవచ్చు. ఇలా పొట్టు తీసిన తర్వాత మరోసారి నార్మల్?వాటర్?తో కడిగి కావాల్సిన సైజ్?లో ముక్కలుగా కట్?చేసుకుంటే బోటీ రెడీగా ఉంటుంది.

# మిరపకాయల పచ్చడి.. సూపర్ రుచిగా,
# తింటే మీరు నవ యవ్వనంగా!

రోటి పచ్చడి లకు మన ఆహారంలో చాలా ముఖ్యమైన స్థానం ఉంటుంది. మనో రకరకాల కూరగాయలతో రోటి పచ్చళ్ళు తయారు చేసుకుని తింటూ ఉంటాం. అయితే చాలామందికి పచ్చి మిరపకాయలతో కూడా పచ్చడి చేసుకుని తినొచ్చు అనే విషయం తెలీదు. ఈరోజు మనం చాలా రుచిగా ఉండే మిరపకాయలు రోటి పచ్చడిని ఎలా చేయాలో తెలుసుకుందాం. పచ్చి మిరపకాయల పచ్చడి ఈ పచ్చడి తింటే ఈ సీజన్లో వచ్చే జలుబు, దగ్గు వంటి సమస్యలకు చెక్ పెట్టడమే కాకుండా, చర్మం ముడతలు రాకుండా నవ యవ్వనంగా ఉంటుంది. మిరపకాయలలో ఉండే లైకోపీన్ మనల్ని యంగ్ గా ఉంచేలా చేస్తుంది. మరి మిరపకాయల పచ్చడి ఎలా తయారు చేయాలో తెలుసుకుందాం.. తయారీకి కావలసిన పదార్థాలు పచ్చి మిరపకాయలు- 200 గ్రాములు చింతపండు- నిమ్మకాయంత ఉప్పు- రెండు స్పూన్లు జీలకర్ర -రెండు టేబుల్ స్పూన్లు వెల్లి పాయలు- ఆరు రెబ్బలు కరివేపాకు- రెండు రెమ్మలు



ధనియాలు- ఒక టేబుల్ స్పూన్ నూనె- రెండు టేబుల్ స్పూన్లు తయారీ విధానం ముందుగా పచ్చిమిరపకాయలను తొడిమలు తీసుకుని శుభ్రంగా కడుక్కొని, స్టవ్ వెలిగించి స్టౌ పైన ఒక పాన్ పెట్టి అందులో రెండు టేబుల్ స్పూన్ల ఆయిల్ వేసి ఈ మిరపకాయలను చింతపండుతో కలిపి వేసి బాగా మగ్గించాలి. ఆ తర్వాత స్టౌ ఆఫ్ చేయాలి. రోటి పచ్చడి రోట్లో చేస్తే చాలా బాగుంటుంది. ఒకవేళ రోలు లేకపోతే మిక్సీలో కూడా గ్రైండ్ చేసుకోవచ్చు. ఖనీలివతీవట ః౨ మిరపకాయ పచ్చడి తయారీ ఇలా మిక్సీలో మిరపకాయలు, చింతపండు, ఉప్పు, ధనియాలు, జీలకర్ర, వెల్లిపాయ రెబ్బలు, కరివేపాకు అన్ని వేసి గ్రైండ్ చేయాలి. ఈ పచ్చడికి కొంచెం చింతపండు ఎక్కువనే ఉపయోగించాలి. కారం ఎక్కువగా ఉన్న మిరపకాయలు తీసుకుంటే కొంచెం చింతపండును ఎక్కువగా వేయండి. గ్రైండ్ చేసిన పచ్చడిని తిరిగి పోపు చేసుకోవచ్చు. లేదా నేరుగా కూడా తినవచ్చు. మిరపకాయ పచ్చడితో ఆరోగ్యం ఈ పచ్చడిని వేడివేడి అన్నంలో నెయ్యితో తింటే చాలా బాగుంటుంది. మిరపకాయ పచ్చడి ని తింటే జీర్ణశక్తి పెరుగుతుంది. మెటబాలిజం మెరుగుపడుతుంది. జలుబు, దగ్గు వంటి వాటి నుంచి ఉపశమనం కలుగుతుంది. అంతేకాకుండా వృద్ధాప్య ఛాయలు త్వరగా రాకుండా ఉంటాయి.

# ఖాళీ కడుపుతో కొన్ని బాదం పప్పులను నమలండి చాలు.. !!



బాదంలో ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రొటీన్లు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలం. చాలామంది వీటిని రాత్రంతా నానబెట్టి ఉదయాన్నే తింటారు. ఇలా చేయడం వల్ల బాదం ప్రయోజనాలు పెరుగుతాయి. తేలిగ్గా జీర్ణం అవుతాయి. నానబెట్టడం వల్ల అందులోని ప్రొటీన్లు సులభంగా శరీరానికి అందుతుంది. నానబెట్టిన బాదం నిజంగా అధిక ప్రయోజనాలనిస్తుందా లేక ఇది కేవలం అపోహ మాత్రమేనా? దీనిపై స్పష్టత పొందే ముందు, నానబెట్టిన బాదంపప్పు తినడం వల్ల కలిగే ప్రయోజనాలను పరిశీలిద్దాం. నానబెట్టిన బాదంలో రైబోఫ్లేవిన్, ఎల్-కార్నిటిన్ ఉంటాయి. ఇవి ఆరోగ్యకరమైన మెదడు పనితీరుకు తోడ్పడతాయి. వృద్ధాప్యంలో జ్ఞాపకశక్తి మందగించకుండా రక్షించి, మెదడు చురుకుదనాన్ని పెంచుతాయి. నానబెట్టిన బాదం సులభంగా నమలవచ్చు. వీటిని తీసుకుంటే ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంటుంది. అలాగే ఆకలిని నియంత్రిస్తుంది. ఇది బరువును తగ్గించడంలో, అదుపులో ఉంచడంలో సమర్థవంతంగా సహాయపడుతుంది. " మోనోఅన్‌శాచురేటెడ్ కొవ్వులతో నిండిన నానబెట్టిన బాదం గుండె ఆరోగ్యానికి ఉత్తమం. ఇవి ఒఆఇ (చెడు కొలెస్ట్రాల్)ను తగ్గించి, ఊఆఇ (మంచి కొలెస్ట్రాల్)ను పెంచడంలో దోహదపడతాయి. తద్వారా గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. విటమిన్ ఈ, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్న నానబెట్టిన బాదం చర్మాన్ని సూర్యరశ్మి, ఆక్సీకరణ ఒత్తిడి నుండి రక్షిస్తాయి. ఇది చర్మాన్ని మృదువుగా, కాంతివంతంగా, ఆరోగ్యంగా ఉంచుతుంది. నానబెట్టిన బాదం ఆరోగ్యకరమైనవే అయినా, నీటిలో నానబెట్టడం వలన నీటిలో కరిగే విటమిన్లు బీ, సీ కొంతవరకు తగ్గే అవకాశం ఉంది. అంతేకాకుండా, వాటి స్వాభావిక రుచి, కరకరలాడే స్వభావం కూడా కొద్దిగా మారవచ్చు. మొత్తం మీద, నానబెట్టిన బాదం ఆరోగ్యానికి ప్రయోజనకరమే. అయితే, వీటిని మీ ఆహారంలో చేర్చుకోవాలా వద్దా అనేది మీ వ్యక్తిగత ప్రాధాన్యత, శరీర అవసరాలపై ఆధారపడి ఉంటుంది.

# చలికాలంలో స్వెటర్ వేసుకుని నిద్రిస్తున్నారా?
# అయితే మీరు ప్రమాదంలో పడ్డట్లే!



సాధారణంగా చలికాలంలో వెచ్చగా ఉండాలని రాత్రిపూట స్వెటర్లు, సాక్సులు, టోపీలు ధరించి పడుకోవడం చాలా మందికి అలవాటుగా ఉంటుంది. చలి నుంచి రక్షణ పొందేందుకు రాత్రి నిద్రపోయేటప్పుడు స్వెటర్లు ధరించి పడుకుంటారు. ఇది మనకు సౌకర్యంగా అనిపించినప్పటికీ.. ఆరోగ్యానికి మేలు కంటే కీడే ఎక్కువ చేస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇలా చేయడం వల్ల శరీర సహజ నిద్ర చక్రంపై ఇది తీవ్ర ప్రభావం చూపుతుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. నిద్రకు ఉష్ణోగ్రత ఆటంకం కలిగిస్తుందట.. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. మన శరీరం నిద్రలోకి జారుకోవడానికి శరీర ఉష్ణోగ్రత స్వల్పంగా తగ్గాలి. మెదడుకు నిద్ర సమయం అయిందని సంకేతాలు అందాలంటే శరీరం చల్లబడటం ముఖ్యం. కానీ స్వెటర్ ధరించడం వల్ల శరీర వేడి బయటకు పోకుండా లోపలే బందీ అవుతుంది. దీనివల్ల శరీర ఉష్ణోగ్రత తగ్గదు, ఫలితంగా నిద్ర సరిగ్గా పట్టకపోవడం లేదా మధ్యమధ్యలో మెలకువ రావడం జరుగుతుంది. స్వెటర్ వల్ల కలిగే ప్రధాన సమస్యలు రాత్రిపూట చెమటలు: స్వెటర్ మందంగా ఉండటం వల్ల శరీరం నుంచి వేడి విడుదల కాదు. దీనివల్ల నిద్రలో విపరీతంగా చెమటలు పడతాయి. ఆ చెమట చల్లబడినప్పుడు మరింత అసౌకర్యంగా అనిపిస్తుంది. చర్మ సమస్యలు: సింథటిక్ ఉన్నితో తయారైన స్వెటర్లు ఎక్కువ సేపు ధరించడం వల్ల చర్మంపై దద్దుర్లు, దురద వచ్చే అవకాశం ఉంది. అంతేకాకుండా బిగుతుగా ఉండే స్వెటర్లు రక్త ప్రసరణకు అడ్డుపడవచ్చు. డీహైడ్రేషన్: నిద్రలో అధికంగా చెమట పట్టడం వల్ల శరీరంలోని నీటి శాతం తగ్గుతుంది. ఉదయాన్నే నోరు ఎండిపోవడం, విపరీతమైన దాహం వేయడం వంటివి డీహైడ్రేషన్ లక్షణాలు.' వెచ్చగా ఉండటానికి ప్రత్యామ్నాయ మార్గాలు: రాత్రిపూట చలిగా అనిపిస్తే స్వెటర్లకు బదులుగా ఈ క్రింది పద్ధతులను పాటించాలని నిపుణులు సూచిస్తున్నారు. మందపాటి బట్టలు వేసుకునే బదులు, ఒకటి లేదా రెండు మెత్తని దుప్పట్లు కప్పుకోవడం ఉత్తమం. వేడిగా అనిపిస్తే ఒక దుప్పటిని సులభంగా పక్కకు జరపవచ్చు. కాటన్ లేదా సిల్క్ వంటి గాలి ఆడే సహజ సిద్ధమైన దుస్తులను ధరించండి. నిద్రపోయే ముందు గ్లాసు గోరువెచ్చని పాలు లేదా నీటిని తాగడం వల్ల శరీరం లోపల వెచ్చగా ఉంటుంది. రాత్రి పడుకునే ముందు గోరువెచ్చని నీటితో స్నానం చేయడం వల్ల కండరాలు రిలాక్స్ అయ్యి మంచి నిద్ర పడుతుంది. గది ఉష్ణోగ్రతను మరీ చల్లగా కాకుండా, మరీ వేడిగా కాకుండా సమానంగా ఉంచుకోవడం ద్వారా ప్రశాంతమైన నిద్రను పొందవచ్చు. భారీ స్వెటర్ల కంటే తేలికపాటి వెచ్చని దుస్తులే నిద్రకు మేలు.

# టెంపుల్ స్టైల్‌లో ఇంట్లోనే టేస్టీగా
# "దద్దోజనం" ఎలా చేయాలంటే..?

దద్దోజనం.. దక్షిణ భారతీయుల ఆహారంలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న సంప్రదాయ వంటకం. మరీ ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో దద్దోజనానికి విశేష ప్రాధాన్యత ఉంది. దేవతలకు నైవేద్యంగా సమర్పించే ఈ ఆహారం.. ముఖ్యంగా శ్రావణ మాసంలో అమ్మవార్ల పూజలలో తప్పనిసరిగా ఉంటుండి. పండుగలు, శుభకార్యాలు, భోజనాల చివర దద్దోజనం వడ్డించడం ఆనవాయితీగా వస్తుంది. అంతే కాకుండా దద్దోజనం ఆరోగ్యానికి కూడా ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు అందరికీ సులభంగా జీర్ణమయ్యే ఆహారం కావడం దీని మరో విశేషం. కాగా దద్దోజనంలో ప్రోటీన్, కాల్షియం, విటమిన్ బి12 వంటివి పుష్కలంగా ఉంటాయి. దీనిలోని పెరుగు శక్తివంతమైన ప్రొబయోటిక్స్‌ను కలిగి ఉంటుంది, ఇవి జీర్ణక్రియను మెరుగుపరచి, రోగనిరోధక శక్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ముఖ్యంగా వేసవికాలంలో శరీరాన్ని చల్లగా ఉంచే శక్తి కూడా దీనికి ఉంది. కడుపు సమస్యలు, గ్యాస్, అసిడిటీ వంటి సమస్యలకు ఇది సహజమైన పరిష్కారంగా పనిచేస్తుంది. ఇంట్లోనే ఆలయ రుచిని అందించే దద్దోజనాన్ని ఎలా తయారు చేయాలో తెలుసుకుందాం. అయితే కొందరికి ఆలయాల్లో ప్రసాదంగా పెట్టే దద్దోజనం అంటే బాగా ఇష్టం ఉంటుంది. ఇంట్లో చేస్తే సరిగ్గా తినని వారు కూడా ఆలయాల్లో బాగా తింటారు. అందుకే టెంపుల్ స్టైల్లో ఇంట్లోనే టేస్టీగా "దద్దోజనం" ఎలా చేయాలో తెలుసుకుందాం.. తయారీకి కావలసిన పదార్థాలు.. అన్నం పెరుగు పచ్చిమిర్చి కరివేపాకు రెమ్మలు అల్లం (చిన్న ముక్క) జనీబీ ఓజీఎ ంశ్రీబనీ ఒతిఎవ "క్యాటరింగ్ స్టైల్ దొండకాయ ఫ్రై.. ఇలా చేస్తే టేస్ట్ నెక్స్ట్ లెవెల్..!" ఆవాలు జీలకర్ర పచ్చి శనగ పప్పు కొత్తిమీర (చిన్న కట్ట) నెయ్యి లేదా నూనె ఎండుమిర్చి ఉప్పు ఇంగువ తయారీ విధానం.. ముందుగా ఉడికించిన అన్నాన్ని మెత్తగా కలుపుకోవాలి. అన్నం ఎంత మృదువుగా ఉంటే దద్దోజనం అంత రుచిగా ఉంటుంది. ( సన్నని బియ్యం కన్నా, దొడ్డు బియ్యాన్ని వాడటం వల్ల పెరుగన్నం మరింత అద్భుతంగా తయారవుతుంది) ఇప్పుడు కలిపి పెట్టుకున్న అన్నంలో తగినంత ఉప్పు, చిటికెడు ఇంగువ వేసి బాగా కలిపి రెండు నిమిషాలు పక్కన పెట్టాలి. తరువాత తాలింపు కోసం స్టవ్ మీద పాన్ పెట్టి, అందులో నూనె లేదా నెయ్యి వేసి వేడెక్కనివ్వాలి. అది వేడైన తర్వాత జీలకర్ర, ఆవాలు, పచ్చి శనగ పప్పు, మినప పప్పు కొద్దిగా వేసి వేగనివ్వాలి. ఇందులోనే సన్నగా తరిగిన అల్లం ముక్కలు, ఎండుమిర్చి వేసి, పోపు మాడిపోకుండా సన్నని మంటపై వేయించాలి. పోపు కాస్త వేగిన తర్వాత, సన్నగా తరిగిన పచ్చిమిర్చి ముక్కలు, కరివేపాకు వేసి చిటపటలాడనివ్వాలి. అనంతరం చిటికెడు ఇంగువ వేసి వేయించాలి. అప్పుడు వేయించిన పోపు మిశ్రమాన్ని నేరుగా పెరుగు కలిపిన అన్నంలో వేసి బాగా కలపాలి. చివరగా సన్నగా తురిమిన కొత్తిమీర చల్లితే.. టేస్టీ టేస్టీ దద్దోజనం రెడీగా ఉంటుండి.

# స్పోర్ట్స్ న్యూస్

## సర్ఫరాజ్ ఖాన్‌కు అన్యాయం: సెలెక్టర్లపై మాజీ దిగ్గజం ఫైర్!

భారత క్రికెట్లో సెలెక్షన్ కమిటీ నిర్ణయాలు తరచుగా వివాదాస్పదమవుతుంటాయి. ముఖ్యంగా ముంబై బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్ విషయంలో సెలెక్టర్ల తీరు ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. దేశవాళీ క్రికెట్లో అసాధారణ ఫామ్‌లో ఉన్నా టీమిండియాలో సర్ఫరాజ్ ఖాన్‌కు చోటు దక్కకపోవడంపై మాజీ దిగ్గజం దిలీప్ వెంగ్‌సర్కార్ ఘాటుగా స్పందించారు. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలెక్షన్ కమిటీని ఆయన నిలదీశారు. దేశవాళీ క్రికెట్‌లో పరుగుల సునామీ సృష్టిస్తున్నా సర్ఫరాజ్ ఖాన్‌ను విస్మరించడంపై మాజీ చీఫ్ సెలెక్టర్ దిలీప్ వెంగ్‌సర్కార్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రతిభ ఉన్న ఆటగాడిని తొక్కేస్తున్నారంటూ సెలెక్షన్ కమిటీపై విరుచుకుపడ్డారు.సర్ఫరాజ్ ఖాన్ ఈ సీజన్ వైట్ బాల్ క్రికెట్‌లో అద్భుతాలు చేస్తున్నాడు. సయ్యద్



ముస్తాక్ అలీ ట్రోఫీలో కేవలం 6 మ్యాచ్‌ల్లోనే 200 పైచిలుకు స్ట్రైక్ రేట్‌తో మూడు అర్ధ శతకాలు బాదాడు. ప్రస్తుతం జరుగుతున్న విజయ్ హజారే ట్రోఫీలో గోవాపై కేవలం 75 బంతుల్లోనే 157 పరుగులు చేసి విధ్వంసం సృష్టించాడు. తన తమ్ముడు ముషీర్ ఖాన్‌తో కలిసి ముంబై జట్టును గెలిపించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఇన్ని రికార్డులు సృష్టిస్తున్నా అతడిని ఇంటర్నేషనల్ క్రికెట్‌కు దూరం పెట్టడంపై దిలీప్ వెంగ్‌సర్కార్ విస్మయం వ్యక్తం చేశారు.టైమ్స్ ఆఫ్ ఇండియాతో మాట్లాడిన దిలీప్ వెంగ్‌సర్కార్ సెలెక్టర్లపై తీవ్ర విమర్శలు చేశారు. “సర్ఫరాజ్ ఖాన్‌ను ఏ ఫార్మాట్‌లోనూ ఎంపిక చేయకపోవడం నాకు ఆశ్చర్యం కలిగిస్తోంది. అతనికి అవకాశం వచ్చినప్పుడు భారత్ తరపున కూడా బాగా ఆడాడు. ధర్మశాలలో ఇంగ్లాండ్‌పై పడిక్కల్‌తో కలిసి సర్ఫరాజ్ ఖాన్ ఆడిన ఇన్నింగ్స్ భారత్ గెలవడానికి ఎంతగానో ఉపయోగపడింది. అటువంటి టాలెంట్‌ను విస్మరించడం, నిర్లక్ష్యం చేయడం నిజంగా అవమానకరం” అని ఆయన అన్నారు.2024-25 బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ కోసం సర్ఫరాజ్ ఆస్ట్రేలియా వెళ్లినప్పటికీ.. సర్ఫరాజ్ ఖాన్‌కు ఒక్క మ్యాచ్‌లో కూడా అవకాశం ఇవ్వలేదు. భారత్ బ్యాటింగ్ వైఫల్యంతో ఇబ్బంది పడుతున్నా సర్ఫరాజ్‌ను పక్కన పెట్టడంపై వెంగ్‌సర్కార్ మండిపడ్డారు. “అతను అన్ని ఫార్మాట్లు ఆడగల సామర్థ్యం ఉన్న ఆటగాడు. కానీ అతనికి అవకాశాలు ఇవ్వకపోవడం నాకేం అర్థం కావడం లేదు” అని పేర్కొన్నారు.మరోవైపు ఐపీఎల్ 2026 వేలంలో సర్ఫరాజ్ ఖాన్‌ను చెన్నై సూపర్ కింగ్స్ (అూఐ) తన బేస్ ప్రైస్ రూ. 75 లక్షలకు కొనుగోలు చేసింది. గతంలో ఆర్సీబీ, ఢిల్లీ క్యాపిటల్స్ వంటి జట్లకు ఆడిన సర్ఫరాజ్, ఈసారి ధోనీ సేనలో తన సత్తా చాటాలని చూస్తున్నాడు.

## ప్రత్యర్థులకు వణుకే: రషీద్ ఖాన్ కెప్టెన్సీలో వరల్డ్ కప్ స్క్వాడ్ రెడీ!

ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచ కప్ 2026 కోసం అఫ్గానిస్థాన్ క్రికెట్ బోర్డు తమ సన్నాహకాలను ముమ్మరం చేసింది. స్టార్ స్పిన్నర్ రషీద్ ఖాన్ కెప్టెన్సీలో 15 మంది సభ్యులతో కూడిన జట్టును బోర్డు ఖరారు చేసింది. ఈ జట్టులో సీనియర్ ప్లేయర్లు అయిన గుల్బదిన్ నైబ్, ఫాస్ట్ బౌలర్ నవీన్




ఉల్ హక్ తిరిగి రావడం జట్టుకు పెద్ద బలాన్ని చేకూర్చింది.2024 టీ20 ప్రపంచ కప్‌లో అఫ్గానిస్థాన్ సంచలన ప్రదర్శనతో సెమీఫైనల్‌కు చేరుకుని చరిత్ర సృష్టించిన విషయం తెలిసిందే. ఆ మెగా టోర్నీలో ఆస్ట్రేలియా వంటి దిగ్గజ జట్లను ఓడించి ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచింది. అదే ఊపును 2026 టీ20 ప్రపంచ కప్‌లోనూ కొనసాగించి.. ఈ సారి టైటిల్ సాధించడమే లక్ష్యంగా రషీద్ సేన బరిలోకి దిగుతోంది. ఇదిలా ఉండగా.. భుజం గాయం కారణంగా జట్టుకు కొంతకాలం దూరమైన ఫాస్ట్ బౌలర్ నవీన్ ఉల్ హక్ తిరిగి జట్టులోకి రావడంతో పేస్ విభాగం బలోపేతమైంది. మరోవైపు మిడిలార్డర్‌లో స్థిరత్వాన్ని ఇచ్చేందుకు సీనియర్ ఆల్‌రౌండర్ గుల్బదిన్‌ను ఎంపిక చేశారు. ముజీబ్ ఉర్ రెహ్మాన్ రాకతో స్పిన్ విభాగం మరింత పదునుదేరింది. అయితే యువ స్పిన్నర్ ఘజన్‌ఫర్‌ను రిజర్వ్ ఆటగాడిగా ఎంపిక చేశారు. వికెట్ కీపర్ మహమ్మద్ ఇషాక్, యువ పేసర్ అబ్దుల్లా అహ్మద్‌జాయ్ తమ స్థానాలను నిలబెట్టుకున్నారు.రషీద్ ఖాన్ (కెప్టెన్), రహమానుల్లా గుర్బాజ్, ఇబ్రహీం జద్రాన్, అజ్మతుల్లా ఒమర్జాయ్, మహమ్మద్ నబీ, గుల్బదిన్ నైబ్, నజీబుల్లా జద్రాన్, కరీం జనత్, నవీన్ ఉల్ హక్, ముజీబ్ ఉర్ రెహ్మాన్, ఫజల్ హక్ ఫారూఖీ, నూర్ అహ్మద్, మహమ్మద్ ఇషాక్, షాహిదుల్లా కమల్, అబ్దుల్లా అహ్మద్‌జాయ్.అఫ్గానిస్థాన్ గ్రూప్-ఆలో ఉంది. ఈ గ్రూప్‌లో న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, యూఏఈ, కెనడా జట్లు ఉన్నాయి. ఫిబ్రవరి 8న చెన్నై వేదికగా న్యూజిలాండ్‌తో మొదటి మ్యాచ్‌లో తలపడనుంది. ప్రపంచ కప్‌నకు ముందు జనవరి 19 నుంచి 22 వరకు యూఏఈలో వెస్టిండీస్‌తో మూడు టీ20ల సిరీస్ ఆడనుంది.

## తండ్రికి తగ్గ తనయ: బిజినెస్ వరల్డ్‌లో సారా సెన్సేషన్!

క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ కూతురు సారా టెండూల్కర్ మోడలింగ్, వ్యాపార రంగాల్లో దూసుకుపోతోంది. సారా తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపును ఏర్పరచుకుంటోంది. తాజాగా ప్రముఖ జ్యువెలరీ సంస్థ ‘పీఎన్‌జీ జ్యువెలర్స్’ కి చెందిన ఆధునిక లైట్ వెయిట్ జ్యువెలరీ బ్రాండ్ ‘లైట్‌స్టైల్’ కు ఆమెను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించారు. అంబాసిడర్‌గా సారా టెండూల్కర్ సంతకం చేసింది.ఈ సందర్భంగా సారా టెండూల్కర్ మాట్లాడుతూ.. “లైట్‌స్టైల్ బ్రాండ్ నాకు చాలా సహజంగా అనిపించింది. ఇది వ్యక్తిగత శైలిని, సౌకర్యాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ నగలు చాలా తేలికగా, రోజువారీ జీవితానికి సరిపోయేలా అద్భుతంగా రూపొందించారు” అని పేర్కొంది. యువతను ఆకర్షించే విధంగా సారాను ఈ బ్రాండ్‌కు ముఖచిత్రంగా ఎంపిక చేశామని సంస్థ యాజమాన్యం తెలిపింది.సారా కేవలం మోడలింగ్ మాత్రమే కాదు, విజయవంతమైన వ్యాపారవేత్తగా కూడా రాణిస్తోంది. ఆగస్టు 2025లో ముంబైలోని అంధేరీలో ‘పైలేట్స్ అకాడమీ బై సారా టెండూల్కర్’ను ప్రారంభించింది. దుబాయ్ కేంద్రంగా పనిచేసే ప్రముఖ పైలేట్స్ అకాడమీ ఫ్రాంచైజీలో ఇది నాలుగో బ్రాంచ్. సారా తన విద్యాభ్యాసం సమయంలో లండన్‌లో తొలిసారి పైలేట్స్ వ్యాయామ విధానానికి ఆకర్షితురాలైంది. సారా కేవలం సెలబ్రిటీ మాత్రమే కాదు, ఆమె ‘క్లినికల్ న్యూట్రిషన్ అండ్ పబ్లిక్ హెల్త్’లో మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేసిన రిజిస్టర్డ్ న్యూట్రిషనిస్ట్ కూడా. “వ్యాయామం అంటే కేవలం బరువు తగ్గడం మాత్రమే కాదు, శరీరానికి, మనస్సుకు మధ్య సమతుల్యత సాధించడం” అని ఆమె నమ్ముతుంది. తన స్టూడియోలో ఫిట్‌నెస్‌తో పాటు పోషకాహారానికి ప్రాధాన్యత ఇచ్చేలా ‘ఐజఔఆం’ అనే స్మూతీ బార్‌ను కూడా ప్రారంభించింది.



## కావ్యపాప జట్టుపై విరుచుకుపడిన ఢిల్లీ క్యాపిటల్స్ స్టార్!

కొత్త ఏడాది వేళ దక్షిణాఫ్రికా స్టార్ బ్యాటర్ డేవిడ్ మిల్లర్ సిక్సర్ల వర్షంతో అభిమానులను హుషారెత్తించారు. ూం20 లీగ్ నాలుగో సీజన్‌లో భాగంగా జరిగిన ఉత్కంఠభరిత పోరులో పర్ల్ రాయల్స్ కెప్టెన్ డేవిడ్ మిల్లర్ అద్భుత ఇన్నింగ్స్ ఆడి తన జట్టుకు ఈ సీజన్‌లో మొదటి విజయాన్ని అందించారు. సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్‌పై మిల్లర్ విధ్వంసం చూసి ఢిల్లీ క్యాపిటల్స్ (ఆఅ) యాజమాన్యం పండగ చేసుకుంటోంది.ఐపీఎల్ టీమ్ సన్‌రైజర్స్ హైదరాబాద్ యజమాని కావ్య మారన్ జట్టు అయిన సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో డేవిడ్ మిల్లర్ విశ్వరూపం చూపాడు. ముందుగా బ్యాటింగ్



చేసిన సన్‌రైజర్స్ టీమ్ 150 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. లక్ష్య ఛేదనలో పర్ల్ రాయల్స్ టీమ్ కేవలం 35 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. మార్కో యాన్సెన్, అన్రిచ్ నోర్ట్జే ధాటికి రాయల్స్ కుప్పకూలుతుందనుకున్న సమయంలో డేవిడ్ మిల్లర్ క్రీజులోకి వచ్చి మ్యాచ్ స్వరూపాన్నే మార్చేశారు.డేవిడ్ మిల్లర్ కేవలం 38 బంతుల్లోనే 71 పరుగులు(నాటౌట్) చేసి ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలు చూపించాడు. మిల్లర్‌కు తోడుగా కీగన్ (45) నిలకడగా ఆడటంతో వీరిద్దరూ ఐదో వికెట్‌కు 114 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. మ్యాచ్ చివరి ఓవర్ వరకు వెళ్లినా, మిల్లర్ మరో 2 బంతులు మిగిలి ఉండగానే సిక్సర్‌తో జట్టును గెలిపించారు. ఈ మెరుపు ఇన్నింగ్స్ చూసిన ఢిల్లీ క్యాపిటల్స్ అభిమానులు సోషల్ మీడియాలో రచ్చ చేస్తున్నారు. ఐపీఎల్ 2026 వేలంలో ఢిల్లీ కేవలం రూ. 2 కోట్ల బేస్ ప్రైస్‌కే మిల్లర్‌ను దక్కించుకోవడం విశేషం.ఈ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ ఓడిపోయినా, ఆ జట్టు బౌలర్ మార్కో యాన్సెన్ ఒక అరుదైన రికార్డు సృష్టించారు. ూం20 చరిత్రలో 50 వికెట్లు తీసిన మొట్టమొదటి బౌలర్‌గా ఆయన నిలిచారు. అలాగే 19 ఏళ్ల కుర్రాడు నకోబాని మోకోనా 4 వికెట్లతో ఆకట్టుకున్నాడు.

## ఆస్ట్రేలియా స్క్వాడ్‌లో ఆర్సీబీ హిట్టర్.. సీనియర్లకు మరో ఛాన్స్..!




స్వదేశంలో యాషెస్ సిరీస్ కైవసం చేసకున్న ఆస్ట్రేలియా పొట్టి ప్రపంచకప్ లక్ష్యంగా పటిష్టమైన స్క్వాడ్‌ను ప్రకటించింది. సీనియర్లు, జూనియర్ల మేళవింపుతో గురువారం క్రికెట్ ఆస్ట్రేలియా 15 మందిని ఎంపిక చేసింది. గాయం నుంచి కోలుకుంటున్న ప్యాట్ కమిన్స్ జోష్ హేజిల్‌వుడ్, టిమ్ డేవిడ్‌లు స్క్వాడ్‌లోకి వచ్చారు. మిచెల్ మార్ష్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. భారత్, శ్రీలంక ఆతిథ్యమిస్తున్న వరల్డ్‌కప్‌మాజీ ఛాంపియన్ ఆస్ట్రేలియా మరోసారి పొట్టి కప్ పట్టేయాలనే పట్టుదలతో ఉంది. అందుకని సన్నాహక సిరీస్‌తో కలిపి వరల్డ్ కప్ కోసం 15 మందిని ఎంపిక చేశారు సెలెక్టర్లు. ఇటీవలే భారత్‌పై చెలరేగిపోయిన కూపర్ కొన్నెల్లి. బార్ట్‌లెట్, మాథ్యూ కుహ్నెమన్ వంటి కుర్రాళ్లకు వరల్డ్ కప్ బెర్తు దక్కింది.‘ఇటీవల టీ20ల్లో ప్రదర్శనను, అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని స్క్వాడ్‌ను ఎంపిక చేశాం. భారత్, శ్రీలంకలోని పరిస్థితులకు సరిపోయే ఆటగాళ్లకు ప్రాధాన్యమిచ్చాం. హేజిల్‌వుడ్, టిమ్ డేవిడ్‌ల ఆరోగ్యం మెరుగుపడుతోంది. ఈ ముగ్గురు ప్రపంచకప్‌లో ఆడుతారని నమ్ముతున్నాం. అయితే.. ఇది ప్రిలిమినరీ స్క్వాడ్ మాత్రమే. మార్పులు చేర్పులు జరిగే అవకాశముంది’ అని చీఫ్ సెలెక్టర్ జార్జ్ బెయిలీ తెలిపాడు.ఐపీఎల్ 19వ సీజన్ మినీ వేలంలో రికార్డు ధర (రూ.25.20 కోట్లు) పలికిన కామెరూన్ గ్రీన్, బిగ్‌బాష్ లీగ్‌లో గాయపడిన ఆర్సీబీ హిట్టర్ .. ఊహించనట్టుగానే స్క్వాడ్‌లోకి వచ్చారు. అలానే సీనియర్లు మిచెల్ మార్ష్ సారథ్యంలోని ఆసీస్ జట్టు ప్రపంచకప్ కంటే ముందు పాకిస్థాన్‌తో మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడనుంది. పాక్‌తో సిరీస్‌లో కమిన్స్, హేజిల్‌వుడ్, టిమ్ డేవిడ్ ఆడే అవకాశముంది.వచ్చే ఫిబ్రవరి 7 భారత్, శ్రీలంక వేదికగా టీ20 ప్రపంచకప్ మొదలవ్వనుంది. గ్రూప్ బీలోని ఆస్ట్రేలియా తమ మ్యాచ్‌లను శ్రీలంకలోని కొలంబో, పల్లెకెలె స్టేడియాల్లో ఆడనుంది.ఆస్ట్రేలియా టీ20 ప్రపంచకప్ స్క్వాడ్ : మిచెల్ మార్ష్(కెప్టెన్), ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, గ్లెన్ మ్యాక్స్‌వెల్, టిమ్ డేవిడ్, కామెరూన్ గ్రీన్, మాథ్యూ షార్ట్, మార్కస్ స్టోయినిస్, గ్జావియర్ బార్ట్‌లెట్, కూపర్ కొన్నొలి, ప్యాట్ కమిన్స్, నాథన్ ఎల్లిస్, జోష్ హేజిల్‌వుడ్, మాథ్యూ కహ్నేమన్, ఆడం జంపా

## సికందర్ రాజా సోదరుడు 13 ఏళ్లకే మృతి..

### జింబాబ్వే టీ20 కెప్టెన్ భావోద్వేగ పోస్టు




ముంబై : జింబాబ్వే క్రికెటర్, ఆ దేశ టీ20 కెప్టెన్ సికందర్ రాజా ఇంట్లో తీవ్ర విషాదం నెలకొన్నది. సికందర్ రాజా సోదరుడు మహమ్మద్ మహది 13 ఏళ్ల వయసులోనే మృతిచెందాడు. సికందర్ సోదరుడి మృతి పట్ల జింబాబ్వే క్రికెట్ తన సోషల్ మీడియా అకౌంట్‌లో పోస్టు చేసింది. ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ అభిమానులుగ్భ్రాంతి వ్యక్తం చేశారు. డిసెంబర్ 29వ తేదీన హరారేలో మహది తుదిశ్వాస విడిచాడు. పుట్టుకతోనే హిమోఫిలియా వ్యాధితో మహది బాధపడుతున్నాడు. ఇటీవల అతని ఆరోగ్యం మరీ క్షీణించింది. వారెన్ హిల్స్ సిమెట్రీలో డిసెంబర్ 30వ తేదీన అంతిమ సంస్కారాలు నిర్వహించారు. సికందర్ రాజా కుటుంబానికి జింబాబ్వే క్రికెటర్లు, మేనేజ్మెంట్ సంఘీభావం తెలిపింది.

## ఇద్దరం సెంచరీలు చేస్తే బాగుండేది: సర్ఫరాజ్


హైదరాబాద్: విజయ్ హజారే ట్రోఫీలో గోవా జట్టుపై ముంబయి జట్టు గెలిచింది. ముంబయి తొలుత బ్యాటింగ్ చేసి గోవా జట్టు ముందు 445 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. గోవా జట్టు 357 పరుగులు చేయడంతో 87 పరుగుల పరుగులతో ఘోర ఓటమిని చవిచూస్తుంది. ఈ మ్యాచ్‌లో సర్ఫరాజ్ ఖాన్ బ్యాటింగ్‌లో విరవిహారం చేశాడు. 75 బంతుల్లో 157 పరుగులు చేసి సెలక్టర్లకు సంకేతాలు పంపించాడు. సర్ఫరాజ్ సూపర్ సెంచరీ చేయడంతో క్రికెట్ పండితులు ప్రశంసిస్తున్నారు. ముషీర్ ఖాన్ తమ్ముడు కూడా 66 బంతుల్లో 60 పరుగులు చేసి పర్వాలేదనిపించాడు. తాను క్రీజులోకి వచ్చేసరికి ఓపెనర్లు ఇద్దరు ఆచితూచి ఆడారని సర్ఫరాజ్ ఖాన్ తెలిపారు. తాను బ్యాటింగ్ దిగే సమయానికి రన్‌రేట్ పెద్దగా లేదన్నారు. తాను క్రీజులోకి వచ్చిన తరువాత పిచ్‌ను బాగా పరిశీలించానని, బ్యాటింగ్‌కు అనుకూలంగా మారిన తరువాత బ్యాట్‌ను ఝుళిపించానని వివరణ ఇచ్చాడు. ఎక్కువ పరుగులు చేసి ప్రత్యర్థి జట్టుకు ఎక్కువ టార్గెట్ ఇవ్వాలనుకున్నానని, అందుకే ధాటిగా బ్యాటింగ్ చేశానని చెప్పుకొచ్చాడు. తాను క్రీజులోకి వచ్చేసరికి ముషీర్‌ఖాన్ అప్పటికే హాఫ్ సెంచరీకి చెరువలో ఉన్నాడని తెలియజేశారు. ముషీర్‌ఖాన్ సెంచరీ చేయకపోవడం అనేది కొంచెం బాధను కలిగించిందని, ఇద్దరు ఒకే మ్యాచ్‌లో సెంచరీ చేయాలనేది తమ కోరిక అని తెలిపారు. రంజీ ట్రోఫీలో ఇద్దరు హాఫ్ సెంచరీలు చేసిన విషయం తెలిసిందే.






# విడుదలకు ఏడాది ఉండగానే అంచనాలు పీక్స్...!

: మార్వెల్ సినిమాటిక్ యూనివర్స్ నుంచి అవెంజర్స్ సిరీస్‌లో ఐదవ పార్ట్‌గా రాబోతున్న అవెంజర్స్: డూమ్స్‌డే సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. గత ఏడాది కాలంగా ఈ సినిమా కోసం హాలీవుడ్ ప్రేక్షకులు ఎదురు చూస్తున్నారు. మరో ఏడాది పాటు ఈ సినిమా కోసం ప్రేక్షకులు ఎదురు చూడాల్సిన పరిస్థితి ఉంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి అయిన ఈ సినిమాకు సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుగుతోంది. సినిమా నుంచి ఒక్కొక్క పాత్రను పరిచయం చేస్తూ అంచనాలు పెంచే ప్రయత్నాలు జరుగుతున్నాయి. తాజాగా కొత్త ఏడాది కానుక అన్నట్లుగా ఈ సినిమాలో నటిస్తున్న క్రిస్ హేమ్స్ వర్త్ పాత్రను రివీల్ చేయడం జరిగింది. థోర్ గా క్రిస్ తిరిగి వస్తున్నట్లుగా అధికారికంగా ప్రకటన వచ్చింది. ఆయన విజువల్స్ ఫ్యాన్స్ కి పిచ్చెక్కించేవిగా ఉన్నాయి అంటూ సోషల్ మీడియాలో ఈ సినిమా గురించి, ఆ పాత్ర గురించి ప్రముఖంగా చర్చ జరుగుతూ, సినిమా పై అంచనాలు భారీగా పెంచుతున్నారు.మార్వెల్ సినిమాటిక్ యూనివర్స్ నుంచి... ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన టీజర్‌లు, పోస్టర్‌లు వచ్చాయి. కానీ తాజాగా థోర్ ను పరిచయం చేసిన నేపథ్యంలో అంచనాలు పెంచేశారు. సినిమా విడుదలకు ఇంకా దాదాపు ఏడాది సమయం ఉన్నప్పటికీ ఒక్కసారిగా అంచనాలు పెరిగిపోయాయి. బాబోయ్ ఇదేం రచ్చ అన్నట్లుగా సోషల్ మీడియాలో అవెంజర్స్ అభిమానులు తెగ సందడి చేస్తున్నారు. థోర్ ను మోకాళ్లపై కూర్చుని ప్రార్థన చేస్తున్నట్లుగా చూపించిన విజువల్స్ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. యుద్ధంలో అలసి పోయిన వ్యక్తి ఎలా అయితే ఉంటాడో అలా థోర్ లుక్ ఉంది అంటూ ఫ్యాన్స్ మాట్లాడుకుంటున్నారు. కన్నీటి మరకలు, మొహం పై యుద్ధం తాలూకు గాయాలు ఇలా చాలా గుర్తులు సినిమా ఎలా ఉండబోతుంది అనే విషయాన్ని చెప్పకనే చెబుతున్నాయి అంటూ కొందరు విశ్లేషిస్తున్నారు. మొత్తానికి సినిమా పై అంచనాలు పెంచే విధంగా ఈ తాజా టీజర్ ఉంది అనడంలో సందేహం లేదు.



అవెంజర్స్ : డూమ్స్ డే సినిమా విడుదల అవెంజర్స్: డూమ్స్‌డే సినిమాను 2026 డిసెంబర్ 18న క్రిస్మస్ కానుకగా ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయబోతున్నారు. సినిమా షూటింగ్ మొత్తం 2025 లో పూర్తి చేశారని తెలుస్తోంది. ఇప్పటికే పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ ప్రారంభం అయింది. వేలాది మంది వీఎఫ్ఎక్స్ టెక్నీషియన్స్ ఈ సినిమా కి సంబంధించిన వర్క్ లో బిజీగా ఉన్నారు. అనుకున్న సమయంకు సినిమాను తీసుకు వచ్చేందుకు గాను నిర్మాణ సంస్థ పని చేస్తుందని, వందల కోట్ల బడ్జెట్ తో రూపొందుతున్న ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక వసూళ్లు సాధించబోతున్న సినిమాగా నిలుస్తుందని అవెంజర్స్ అభిమానులు నమ్మకంగా ఉన్నారు. ఈ మధ్య కాలంలో యానిమేషన్ సినిమాలకు మంచి మార్కెట్ ఉంది. ఆ సినిమాలను వెనక్కి నెట్టి మరీ 2026 లో అత్యధిక వసూళ్లు నమోదు చేసిన సినిమాగా నిలవడం మాత్రమే కాకుండా అకాడమీ అవార్డుల జాబితాలోనూ ఈ సినిమా కు సంబంధించిన వారి పేర్లు కనిపించబోతున్నాయనే విశ్వాసం ఎంతో మంది వ్యక్తం చేస్తున్నారు. సీక్రెట్ వార్స్ సినిమాతో.. ఈ ఏడాది పొడవునా రెండు మూడు నెలలకు ఒకటి చొప్పున టీజర్, వీడియోను విడుదల చేయడం ద్వారా అంచనాలు మరింతగా పెంచే అవకాశాలు ఉన్నాయి. అదే జరిగితే కచ్చితంగా డూమ్స్ డే సినిమా ఓపెనింగ్స్ వరల్డ్ రికార్డ్ ను నమోదు చేసినా ఆశ్చర్యం లేదు అనేది కొందరి అభిప్రాయం. గతంలో ఇన్ఫినిటీ వార్, ఎండ్‌గేమ్‌లకు దర్శకత్వం వహించిన ఆంథోనీ – జో రస్సో ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. మార్వెల్ సినిమాటిక్ యూనివర్స్ (ఓఅజ) లో 39వ చిత్రంగా ఈ సినిమా రాబోతుంది. అవెంజర్స్ కి ప్రపంచ వ్యాప్తంగా అభిమానులు ఉన్నారు. కనుక ఈ సినిమాను రౌండ్ ది గ్లోబ్ రిలీజ్ కి ప్లాన్ చేస్తున్నారు. డూమ్స్ డే కి సీక్వెల్ గా రాబోతున్న సీక్రెట్ వార్స్ సినిమాను సరిగ్గా ఏడాది తర్వాత అంటే 2027 డిసెంబర్ 17న విడుదల చేయబోతున్నారు. ఇదే చివరి సిరీస్ అయ్యే అవకాశాలు ఉన్నాయని హాలీవుడ్ పరిశీలకులు భావిస్తున్నారు. మొత్తానికి అవేంజర్స్ సినిమాకు ఉన్న క్రేజ్, తాజాగా విడుదలైన టీజర్ కారణంగా అవెంజర్స్ : డూమ్స్‌డే సినిమా విడుదల ఏడాది ఉండగానే అంచనాలు ఆకాశాన్ని తాకేలా పెరిగాయి. మరి అంచనాలు ఏ స్థాయి మేరకు ఈ సినిమా అందుకుంటుంది అనేది చూడాలి.

# ప్రభాస్ పెళ్లితో ముడిపడ్డ నవీన్ పోలిశెట్టి పెళ్లి.. ఇదెక్కడి విడ్డూరం!



ప్రభాస్ పెళ్లితో నవీన్ పోలిశెట్టి పెళ్లి ముడిపడడం ఏంటి? అని ఆలోచిస్తున్నారా?.. అయితే తాజాగా నవీన్ పోలీ శెట్టి స్వయంగా చేసిన కామెంట్లు ఇవి. అసలు విషయంలోకి వెళ్తే.. తాజాగా వచ్చే ఏడాది సంక్రాంతి సందర్భంగా ప్రభాస్, మెగాస్టార్ చిరంజీవి వంటి హీరోలతో పాటు తన చిత్రాన్ని కూడా విడుదలకు సిద్ధం చేశారు నవీన్ పోలిశెట్టి. అదే అనగనగా ఒక రాజు. విభిన్నమైన కథలతో ప్రేక్షకులను ఆకట్టుకునే ఈయన జనవరి 14న మరోసారి ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమయ్యారు. ప్రముఖ హీరోయిన్ మీనాక్షి చౌదరి ఇందులో హీరోయిన్ గా నటిస్తోంది. ప్రస్తుతం విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో సినిమా ప్రమోషన్ కార్యక్రమాల్లో భాగంగా "అనగనగా ఒక రాజు పెళ్లి రిసెప్షన్" పేరుతో ఈవెంట్ ను నిర్వహించారు మేకర్స్. ఇందులో మీడియా అడిగిన ప్రశ్నలకు సరదాగా సమాధానం ఇచ్చి అసలైన స్టాండ్ అప్ కమెడియన్ అని నిరూపించుకున్నారుమీడియా సమావేశంలో భాగంగా.. ఎప్పటినుంచో పెళ్లి వార్తలు వస్తున్నాయి? మరి వాటిని ఎప్పుడు నిజం చేస్తారు? అని ప్రశ్నించగా నవీన్ పోలిశెట్టి మాట్లాడుతూ.. ప్రభాస్ ఏ రోజైతే పెళ్లి చేసుకుంటారో ఆ మరుసటి రోజు మధ్యాహ్నం 12 గంటలకు నేను వివాహం చేసుకుంటాను అని సరదాగా సమాధానం ఇచ్చి అందరిని నవ్వించారు. వాస్తవానికి పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నాలుగు పదుల వయసు దాటినా ఇంకా వివాహం చేసుకోకుండా అభిమానులను నిరాశ పరుస్తున్న విషయం తెలిసిందే. ఇక ఆయన సినిమా లైనప్ చూస్తే ఇప్పట్లో ఆయనకు వివాహం చేసుకునే ఆలోచనలు కూడా లేవనే వార్తలు స్పష్టమవుతున్నాయి. అలా ప్రభాస్ పెళ్లి ఇప్పట్లో లేదు కాబట్టే ఇకపై తనను కూడా ఎవరు పెళ్లి అంటూ విసిగించకండి అని ఇన్ డైరెక్ట్ గా కామెంట్లు చేశారు నవీన్ పోలిశెట్టి. అలాగే ప్రభాస్తో తనకు ప్రత్యేకమైన అనుబంధం ఉంది అని చెప్పిన ఈయన.. ప్రభాస్ అన్న స్విగ్గిలో ఆర్డర్ పెడితే.. ఓటీపీ నాకు వస్తుంది అంటూ అభిమానులను ఆశ్చర్యపరిచారు ఎలాంటి అమ్మాయి మీకు భార్యగా రావాలి? ఆ అమ్మాయికి ఉండాల్సిన మొదటి లక్షణం నన్ను ప్రశ్నలు అడగకూడదు..తను ఎలా ఉన్నా సరే ఆ అమ్మాయి కోసం నేనే మారుతాను అంటూ తనకు కాబోయే అమ్మాయికి ఉండాల్సిన లక్షణాల గురించి బయటపెట్టారు నవీన్. నాకు సినిమాల్లోనే పెళ్లి చేసుకోవాలని రాసి ఉన్నట్లుంది మీరు ఇలాగే ఆదరిస్తూ వస్తే..నా ప్రతి సినిమాలో కూడా పెళ్లి సీను ఉండేలా చూసుకుంటాను అంటూ తెలిపారు. మెగాస్టార్ చిరంజీవితో పోటీకి వస్తున్నారు.. మీకు భయం వేయడం లేదా? సామాన్య కుటుంబంలో పుట్టినా స్టార్ గా ఎదగవచ్చు అని చిరంజీవి ఎంతోమందికి స్ఫూర్తినిచ్చారు. ఈరోజు నాలాగా ఎంతోమంది ఇండస్ట్రీకి వచ్చి హీరోగా గుర్తింపు తెచ్చుకున్నారంటే దానికి మెగాస్టార్ కారణం.. ఆయన నటించిన మన శంకర్ వరప్రసాద్ గారు చూసి ఆడియన్స్ అంతా మా చిత్రానికి వస్తారని అనుకుంటున్నాను. నేను ఆయనకు పెద్ద వీరాభిమానిని అంటూ తెలిపారు నవీన్.

# నెక్స్ట్ ఇయర్.. ప్రభాస్ రెండా? మూడా?


పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కొంతకాలంగా వరుస సినిమాలతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. ఇప్పటికే తన లైనప్ లోకి అనేక సినిమాలను చేర్చుకున్న ఆయన.. ఒక్కొక్కటిగా కంప్లీట్ చేసుకుంటూ వస్తున్నారు. కానీ 2025లో సోలో హీరోగా ఒక్క సినిమాతో కూడా థియేటర్స్ లోకి రాలేదు. కేవలం కన్నప్ప మూవీలో క్యామియో రోల్ తో మెప్పించారు. ఇప్పుడు 2026లో మాత్రం కనీసం రెండు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. ముందుగా ది రాజా సాబ్ మూవీతో సంక్రాంతికి సందడి చేయనున్నారు ప్రభాస్. హారర్ కామెడీ ఎంటర్టైనర్ గా రూపొందుతున్న ఆ సినిమా.. జనవరి 9వ తేదీన రిలీజ్ కానుంది. పాన్ ఇండియా రేంజ్ లో వరల్డ్ వైడ్ గా విడుదల అవ్వనుంది.టాలీవుడ్ డైరెక్టర్ మారుతి దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమాపై ఇప్పటికే ఆడియన్స్ తో పాటు అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అదే సమయంలో ప్రభాస్ కాంపౌండ్ నుంచి మరొక మూవీ 2026లో కచ్చితంగా రిలీజ్ అవుతుంది. కుదిరితే రెండు చిత్రాలు కూడా థియేటర్స్ లోకి వచ్చే అవకాశం ఉంది. అవే ఫౌజీ, స్పిరిట్ ప్రాజెక్టులు. ముందుగా ఫౌజీ మూవీ విషయానికొస్తే.. హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమా షూటింగ్ ఇప్పటికే దాదాపు పూర్తయింది. పీరియాడిక్ వార్ డ్రామాగా రూపొందుతున్న ఆ సినిమా చిత్రీకరణ నాన్ స్టాప్ గా కొన్ని నెలలుగా జరుగుతూనే ఉంది. మరికొన్ని రోజుల్లో మేకర్స్ గుమ్మడికాయ కొట్టనున్నట్లు, సినిమా ఆగస్టులో రిలీజ్ అవ్వనుందని టాక్ వినిపిస్తోంది.అదే సమయంలో సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో తెరకెక్కుతున్న పోలీస్ డ్రామా స్పిరిట్ షూటింగ్ ఇటీవల స్టార్ట్ అయింది. రీసెంట్ గా ప్రభాస్ కూడా సెట్స్ లో జాయిన్ అయ్యారు. అయితే సందీప్ స్పీడ్ గా షూటింగ్స్ ను కంప్లీట్ చేస్తుంటారు. దీంతో వచ్చే ఏడాది డిసెంబర్ నెలలో స్పిరిట్ మూవీ ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు తెలుస్తోంది. అయితే సినిమా షూటింగ్స్ కంప్లీట్ అయినా.. పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ ముఖ్యం. కాబట్టి అందులో జాప్యమైతే ఫౌజీ మూవీ.. ఆగస్టులో కాకపోయినా అక్టోబర్ లో దసరా కానుకగా విడుదల అవుతుందని ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. అలా జరిగితే స్పిరిట్ మూవీ.. డిసెంబర్ లో రిలీజ్ అవ్వడం కష్టం. కచ్చితంగా ప్రీ పోన్, లేదా పోస్ట్ పోన్ అవుతుంది.





# ఆ కాంబినేషన్స్ కలిస్తే వరల్డ్ ఊగిపోదు!

దర్శక శిఖరం రాజమౌళి టాలీవుడ్ హీరోలతోనే పాన్ ఇండియా సినిమాలు చేస్తున్నారు. ప్రభాస్, రామ్ చరణ్,ఎన్టీఆర్ లతో ఇప్పటికే పని చేసారు. ప్రస్తుతం సూపర్ స్టార్ మహేష్ తో 'వారణాసి' తెరకెక్కిస్తున్నారు. ఆ తర్వాత జక్కన్న మైండ్ లో ఉండే హీరో ఎవరు? అంటే బన్నీకి ఆ ఛాన్స్ ఉంది. బన్నీతోనూ పనిచేస్తే టాప్ స్టార్ లైన్ క్లియర్ అయినట్లే. మరి ఆ తర్వాత రాజమౌళి పనిచేసే హీరోలు ఎవరు? అంటే వెళ్తే బాలీవుడ్ కి వెళ్లాలి. లేదం టే పాత హీరోల్నే మళ్లీ రిపీట్ చేయాలి. ఆ రెండు కాకపోతే సీనియర్ స్టార్ చిరంజీవి సహా ఇతర స్టార్లతో ఛాన్స్ తీసుకోవాలి. అందుకు ఆస్కారం ఉంటుందా? అంటే రాజమౌళి తలుచుకుంటే అదేం జరగనిది కాదు. జక్కన్నతో పని చేయాలని అమీర్ ఖాన్ క్యూలో ఉన్నా? రాజమౌళి ఛాన్స్ తీసుకోవడం లేదంటే? అందుకు ఎన్నో సమీకర ణాలున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా సూపర్ స్టార్ రజనీకాంత్..విశ్వనటుడు కమల్ హాసన్ పేర్లు కూడా తెరపైకి వస్తున్నాయి. రజనీకాంత్ ఇప్పటికే పాన్ వరల్డ్ స్టార్. ఆ ఇద్దరు చేతులు కలిపితే? ఎలా ఉంటుంది? అన్నది ఊహకి కూడా అందదు. ఆ కాంబినేషనే ఊహకి అందని విధంగా ఉంటుంది. పాన్ వరల్డ్ నే షేక్ చేయగల సమర్దులు.మరి అందుకు ఆస్కారం ఉందా? అంటే అక్కడా రకరకాల ఈక్వేషన్స్ అడ్డొస్తుంటాయి. రజనీ ...జక్కన్న తో సినిమా చేయాలంటే? రాజమౌళికి బాండ్ అవ్వాలి. సంవత్సరాలు సమయం కేటాయించాలి. కానీ అందుకు రజనీ సహకరించడం కష్టం. శంకర్ తో 'రోబో' తీసిన సమయంలోనే పూర్తి చేయగలనా? లేదా? అన్న సందేహాన్ని వ్యక్తం చేసారు. శంకర్ తో లాంగ్ జర్నీ తన వల్ల కాదనేసారు. ప్రస్తుతం రజనీకాంత్ వయసు కూడా 70 ఏళ్లు దాటింది. ఇలాంటివన్నీ ఆ కాంబినేషన్ ని వెనక్కి లాగే అవకాశం ఉంటుంది. అలాగే కమల్ హాసన్ లాంటి స్టార్ తో రాజమౌళి కలిస్తే ఎలా ఉంటుంది? అంటే మరో అద్భుతానికే అవకాశం ఉంటుంది. ఏజ్ అన్నది కమల్ కి ఓ నెంబర్ మాత్రమే. 71 ఏళ్ల వయసులోనూ ఎంతో ఎనర్జిటిక్ గా పనిచేయడం కమల్ ప్రత్యేకత. రాజమౌళి కమల్ తో ఓ గొప్ప ప్రయోగాత్మక కాన్సెప్ట్ ని తీయొచ్చు. అందుకు అన్ని రకాలుగా కమల్ సహకరిస్తారు. ఆ విషయంలో ఛాన్స్ తీసుకోవాల్సింది మాత్రం జక్కన్నే. మరి రాజమౌళి భవిష్యత్ ప్రణాళికలో ఈ స్టార్లు అంతా ఉన్నారా? లేదా? అన్నది చూడాలి.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**